

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 9 | జూలై | 2025 | పేజీలు : 21


మాత్రా, సర్వమంగళ అవతారంలో దర్శనం ఇచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

13 వ రోజుకు చేరుకున్న శాకంబరి నవరాత్రా మహోత్సవాలు



2 లో

ఆడబిడ్డపై అక్కసు వెళ్లగక్కితే

## నాశనమై పోతావ్

కేటీఆర్ మీలా కుల, ధన బలం నాకు లేదు..

నాకున్నది ప్రజాబలమే

చిల్లర రాజకీయాలు మానండి

2 లో

రాష్ట్ర మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



# దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

నిన్న రైతు భరోసా

12 నుంచి మహిళలకు వడ్డీ లేని రుణాలు

ఆ తర్వాత రాజీవ్ వికాసం

దేశంలోని అన్ని రాష్ట్రాలు వచ్చి చూసేలా సంక్షేమ పథకాలు అమలు

రాష్ట్రంలో ప్రతి కుటుంబం క్షేమంగా, సంతోషంగా ఉండేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

దేశంలో ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్

రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

కేసముద్రంలో ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభ పాల్గొన్న రాష్ట్ర మంత్రులు

ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కేసముద్రం, జులై 8 : దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, నిన్న రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం, ఈనెల 12 నుంచి డ్వాక్రా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీ ఒక ఉత్సవంలా నిర్వహిస్తాం, ఆ తర్వాత నిరుద్యోగ యువత కోసం 8 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం ఉత్సవంలా చేపడుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని పూలే విగ్రహం సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా మిగతా 2లో..









# దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



మొదటి పేజీ తరువాయి..

కేసముద్రం మున్సిపాల్ కేంద్రంతో పాటు మండలంలో జరిగే అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, దనసరి సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,కొండా సురేఖ, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్ తో పాటు ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, నాగరాజులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఈ దేశంలో అందరి గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, చేయి గుర్తును, ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకుని కాపాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం క్షేమంగా సంతోషంగా ఉండాలన్న ఆకాంక్షతో లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో లెక్క లేనన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ 18 గంటల పాటు రాష్ట్ర సంక్షేమం కోసం విరామం లేకుండా పనిచేస్తున్నారని వివరించారు.రూపాయి రూపాయి పోగుచేసి ప్రజల సంక్షేమం కోసం ఖర్చు పెడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో 1.12 కోట్ల కుటుంబాలు ఉండగా 90 లక్షల పైగా కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం అందుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ దేశంలోనే తెలంగాణ మోడల్ గా ఉండాలని, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి వెళ్లేలా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు.





### కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం...

### రాష్ట్ర మంత్రి పొంగులేటి...

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుపేద, బడుగు,బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తుంద న్నారు.నాకు సన్నిహితుడు,రాష్ట్ర ముఖ్య మంత్రి ఆత్మీయుడు సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వం వచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి చేసిన కృషి మరువలేనిదన్నారు.

### ప్రజలు,నేను, సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాము..

### సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి..

సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కేసముద్రం ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంతో పాటు 132కెవి విద్యుత్ సబ్ స్టేషన్, మూడు 32 కెవి సబ్ స్టేషన్లు, 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాల్ టెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడం,రోడ్ల విస్తరణకు కొట్లాది రూపాయలు మంజూరి చేసినందుకు కేసముద్రం మండల ప్రజలతో తాను సైతం సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటానని అన్నారు.

### కేసముద్రం మండలానికి నిధుల వరద పనుల జాతర...

### రాష్ట్ర మంత్రి సీతక్క..

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కృషితో కేసముద్రం మండలానికి నిధుల వరద, పనుల జాతర కొనసాగుతుందని అన్నారు. కేసముద్రం మండలంలో పుట్టిన వ్యయం నరేందర్ రెడ్డి కి 20 సంవత్సరాల తర్వాత మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే అవకాశం లభించిందని సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఈ ప్రాంత వాసుడు కావడం ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు.



ఉన్నత స్థానంలో ఉన్న సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు తనదైన శైలిలో అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాగా ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభ విజయవంతానికి కృషి చేసిన కే సమరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో పాటు పార్టీ శ్రేణులను రాష్ట్ర మంత్రులతో పాటు వేం నరేందర్ రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ట్రైకా చైర్మన్ బెల్లయ్య నాయక్, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ట్రాన్స్ పోర్ట్ అథారిటీ జిల్లా సభ్యులు రావుల మురళి, ఓబిసి రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,నాయకులు బండా రు వెంకన్న, బండారు దయాకర్, కదిరే



సురేందర్, కూరెల్లి సతీష్, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, మార్కెట్ డైరెక్టర్ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభ విజయవంతం కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## ఆడబిడ్డపై అక్కసు వెళ్లగక్కితే నాశనమై పోతావ్

ములుగు రూరల్, జూలై 8 (మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్రంలో ప్రజాపాలన కోసం కృషిచేస్తున్నామని, 70ఏళ్ల చరిత్రలో ఒక ఆదివాసీ బిడ్డ మంత్రి అయితే ఓర్వలేక అక్కసు వెళ్లగక్కుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి సీతక్క ఆరోపించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ ను దొర అహంకారం తగ్గించుకోవాలని, నిజాలు తెలుసుకొని మాట్లాడాలని, లేకపోతే సర్వనాశనమై పోతావ్ అంటూ ఘాటు విమర్శలు చేశారు. మంగళవారం ములుగులో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కేటీఆర్ నాతో పెట్టుకుంటే సర్వనాశనం అవుతావని, నువ్వు మనిషివైతే నియోజకవర్గంలో ఏం జరుగుతోందో తెలుసుకొని మాట్లాడాలన్నారు. ముఖ్యమంత్రి పై ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ములుగులో ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన సాగుతుందని, ఎలాంటి నిర్బంధాలు లేవని స్పష్టం చేశారు. కుల, ధనబలం తనకు లేదని, అవి ఉన్నవారు తమ దురహంకార పూరిత రాజకీయాలతో అమాయక ప్రజలను ఆత్మహత్యలకు ఉసిగొల్పుతున్నారన్నారు. మహిళల అభివృద్ధి చూసి కేటీఆర్ ఓర్చుకోలేరని ఇందుకోసమే తన సొంత చెల్లిని దూరం చేసిన దుస్థితి నేడు కనపడుతుందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ ఓర్వలేక కుట్రలు చేస్తున్నారని, తనపై ఉన్న ప్రజాభిమానాన్ని చెడగొట్టేందుకు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను లెక్కలతో రావాలని సవాల్ విసిరారు. ములుగులో సీడ్ వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేయడానికి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి వచ్చిన సమయంలో అడ్డుకోవాలని చూడడం దుర్మార్గమన్నారు. పోలీసులపై అసత్య ఆరోపణలు చేస్తూ, వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని, ములుగు ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించడమే తన ధ్యేయమని స్పష్టం చేశారు. టూరిజం, రోడ్లు, డిపో, ఇండ్లు, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రజల హితం కోసం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ఆశీస్సులతో పాలన సాగిస్తున్నామని తెలిపారు. ఆదివాసీ బిడ్డగా తనను ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. తాను సర్పంచ్ గా గెలిపించిన వ్యక్తి మరో పార్టీలోకి పదవుల కోసం వెళ్లి ప్రగల్బాలు పలుకుతున్నారన్నారు. పక్క నియోజకవర్గాల నాయకులకు ములుగు జిల్లాతో పనేముందని, మిడతల దండులా వచ్చి ప్రజలను అయోమయానికి గురిచేశారని విమర్శించారు. ములుగు జిల్లా ఉద్యమాల గడ్డ అని, టూరిజం, అడవులు, హెరిటేజ్ ఇలా ఎన్నో ప్రత్యేకతలను కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణి, జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కిసాన్ సెల్ రాజేందర్ గౌడ్, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి, చాంద్ పాషా, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ పాషా, కంబాల రవి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మాత్రా, సర్వమంగళ అవతారంలో దర్శనం ఇచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

హనుమకొండ, జూలై 08, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శాకంబరీ నవరాత్ర మహోత్సవాలు మంగళవారం నాటికి పదమూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 5 గంటలకు నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని 'మాత్రా' గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని 'సర్వమం గళ' గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. దశ మహ విద్యలలో అద్యవిద్యయైన సపర్యా క్రమంలో త్రయోదశికి అధిదేవత మన్మథుడు పంచతన్మాత్రల నుండి పంచభూతములు పుట్టినవి. పంచ భూతముల యందు అనగా ఆకాశ వాయు. తేజో జల, పృథ్వీ యందు వాటి సూక్ష్మాంతరములైన గుణములు వరుసగా శబ్ద, స్పర్శ రూప, గంధముల రూపమున అమ్మవారు వ్యాపించి యున్నది. అట్టి సమస్త జీవుల సర్వేంద్రియుల యందు ఆధార శక్తియై అమ్మవారు వ్యాపించి యున్నది. అట్టి అమ్మవారి యొక్క ఒక్క విభూతియే ఈ మాత్రా సర్వమంగళా నిత్యా అమ్మవారు భక్తులకు సమస్త మంగళములను, శుభములను ప్రాప్తింపజేస్తుందని ఆలయ ప్రధానార్ధకులుభద్రకాళి శేషు తెలిపారు .





## బ్యాంకు లావాదేవీలపై అవగాహన



గీసుగొండ జులై 08 మేజర్ న్యూస్(సూర్య)బ్యాంకు లావాదేవీలు, మొబైల్ యాప్స్ పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని గీసుగొండ యూబిఐ బ్యాంకు మేనేజర్ విజయ్ అన్నారు.మంగళవారం గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీధర్,సుమన్ ఆద్వర్యంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ చందా రమణాకర్ స్ఫూర్తి ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్ఫూర్తి ప్రోగ్రాం ఆఫీసర్స్ వి.విజయ్ యుబిఐ మేనేజర్ హాజరై బ్యాంకు లావాదేవీలు,మొబైల్ యాప్స్ బ్యాంకు సంబంధించి సివిల్ కోర్స్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నార్కోటిక్ ప్రోగ్రాం ఆఫీసర్ జి శశిధర్,జాతీయ సేవ పథకం ప్రోగ్రాం ఆఫీసర్ యం. మహేందర్,అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## తాగి వాహనం నడిపిన నలుగురికి జైలు

వరంగల్ లీగల్ జులై 8 మేజర్ న్యూస్ (సూర్య)మద్యం సేవించి వాహనాన్ని నడిపిన దైగా రాజు,బానోత్ మోతిలాల్,లకావత్ వాసు,దివాకర్ రాయి లకు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి ఎస్.ఫాతిమా చిన్నప్ప మంగళవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. నగర పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిఐ పి వెంకన్న ఆధ్వర్యంలో ఆది, సోమ వారాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు మంగళవారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరంగా పేర్కొంటూ పైన పేర్కొన్న వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించగా,కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ ఆ వ్యక్తులను హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు.

### మనబడి పిలుస్తుంది శీర్షికకు స్పందించి

## డ్యూయల్ డెస్క్ బెంచీల పంపిణీ

### - తక్కలపల్లి బుచ్చిబాబు




వర్ధన్నపేట జూలై 8 మేజర్ న్యూస్ సూర్య: మనబడి పిలుస్తుంది శీర్షికకు స్పందించిన పూర్వ విద్యార్థి తక్కలపల్లి బుచ్చిబాబు డ్యూయల్ బెంచీలను అందిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం వర్ధన్నపేట మండలం ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించి భారతి విద్యా భవన్ విద్యా సంస్థల అధినేతగా ఎదిగానని పాఠశాలకు (సుమారు రు. 100,000 విలువ గల) 21 డ్యూయల్ డెస్క్ బెంచీలను పంపిణీ చేస్తున్నట్లు తక్కలపల్లి బుచ్చిబాబు తెలిపారు. చదువుకున్న నాటి తరగతి గదులను జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మురిసి పోయారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో మండల ద్వితీయ స్థానం రావడాని ప్రశంసిస్తూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందిస్తూ వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులకు పూర్తిస్థాయిలో 300 డైరీలను పాఠశాల ఫోటోతో ముద్రించి అందజేస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఈ పాఠశాల కొరకు ఏర్పాటు చేసిన గ్రంథాలయ పుస్తకాలను వాటికి కావలసిన రీడింగ్ బెంజ్ ఇతరత్రా సౌకర్యాలను గుర్తుచేస్తూ మరి ఏ సౌకర్యాలు కావాలన్నా పాఠశాలకు అందజేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ మిత్రులు ఆప్ కమిటీ చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా వై.ఎస్.ఆర్. 76వ జయంతి వేడుకలు

గోవిందరావుపేట, జూలై 8 (మేజర్ న్యూస్ సూర్య) : మండల కేంద్రంలో మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహం ఎదుట దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డా,, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భముగా యూత్ కాంగ్రెస్ నాయకులు పెండెం శ్రీకాంత్ ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్.కి ఘన నివాళి కార్యక్రమం ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణ నివాలులు అర్పించారు. ఈ సందర్భముగా వెంకటకృష్ణ మాట్లాడుతూ మహానేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ రాష్ట్ర సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు అమోఘం అని అన్నారు. ఆయన సీఎంగా ఉన్న రోజులు ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచీగా మారాయని, ముఖ్యంగా రైతులకు ఉచిత విద్యుత్ పథకం, రైతులకు ఏక కాలంలో పంట రుణమాఫీ, 104, 108





అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రీ-ఇంబార్సుమెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించడం, అర్హత కలిగిన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం, ఇందిర జల ప్రభ ద్వారా పేదలకు బోర్లు వేయించడం లాంటి అత్యున్నత పథకాలతో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని పెంచి, దేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని కొనియాడారు. ఆయన వ్యూహాత్మకంగా, ప్రతిష్టాత్మకంగా, ప్రణాళిక బద్దంగా చేసిన ప్రతి ఒక్క పథకం విజయవంతం అయి పేదల పాలిట పెన్నిధి వై.ఎస్.ఆర్ అయ్యారని అన్నారు. ఇవ్వాళ మహానేత వై.ఎస్.ఆర్. 76వ జయంతి సందర్భముగా వారికి మా ఘణ నివాలులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డితో పాటుగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగహన



వర్ధన్నపేట జూలై 08 (మేజర్ న్యూస్ సూర్య) : సీజనల్ వ్యాధులు ప్రభాలకుండ తగు జాగ్రత్తలు తీసుకో వాలని పల్లె దవాఖన వైద్యురాలు నేహపాతిమా విద్యారు లకు సూచించారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీఅరబిందో హై స్కూల్లో విద్యార్థులకు అవగహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నేహా ఫాతిమా మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు శుభ్రంగా స్థానం చేయాలని, భోజనం ముందు తప్పని సరి సబ్బుతో చేతులు కడుకోవాలని సూచించారు. వేడి చేసి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలన్నారు. ఇంటి పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరు బయటి తిను బండారాలు తీనకుడదు అన్నారు. ఇంటి వద్ద తల్లిదండ్రులకు ఇంటి పరిశరాలు, అంటు వ్యాధులపై అవగహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అరుణ, కొండేటి అనిత, ఆశ వర్కర్లు కొండేటి భాగ్య, కలకోట అనసూర్య, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఎంఎస్సీ బోటనీ లో బంగారు పతకం సాధించిన బోయిని ప్రతిభ



టేకుమట్ల జూలై 08 మేజర్ న్యూస్ సూర్య : టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో బోయిని రమేష్ , శోభ దంపతుల ప్రథమ పుత్రిక బోయిని ప్రతిభ 2021 ఎంఎస్సీ బాటనీ విభాగం లో బంగారు పతకం సాధించి తన యొక్క సత్తా చాటారు. ఈమె స్త్రీ విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలిచారు. ఇప్పటివరకు బంగారు పతకం సాధించిన వారిలో టేకుమట్ల మండలం నుండి మొదటిగా నిలిచారు. ఈ యొక్క బంగారు పతకం తనకు ఎంతో సంతృప్తి నిచ్చిందని ఆమె తెలియజేశారు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ యొక్క గోల్ మెడల్ ను సోమవారం జరిగిన కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో అందుకున్నందుకు తను ఎంతో సంతోషంగా ఉన్నానని, మహిళలు అందరు కూడా విద్యావంతులై తమ సత్తా చాటుకోవాలని, భవిష్యత్తుకు విద్య ఎంతో బాసటగా తోడ్పడుతుందని ఆమె తెలిపారు. తన కూతురు సాధించిన విజయానికి తల్లిదండ్రులు ఆమె భర్త కంటాత్మకూర్ శ్రీధర్ (బ్యాంకు అధికారి) గ్రామస్తులు మండల ప్రజలు ఎంతో ఆనందం తెలుపుతున్నారు. టేకుమట్ల మండలానికి చెందిన బోయిని ప్రతిభ బంగారు పథకం సాధించడంతో ఆమెకు పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.






## ఆపరేషన్ ముస్కాన్ ను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూలై 08, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల సంక్షేమ మే ధ్యేయంగా ఈనెల 1 నుండి 31వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా 11వ విడతఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాల కార్మికులు భిక్షాటన, వెట్టిచాకిరీల నుంచి చిన్నారులకు విముక్తి కల్పించి వారికి పునరావతం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాలు, హోటళ్లు, పరిశ్రమల్లో పనిచేస్తున్న బాల కార్మి కులను గుర్తించి వారిని బాలసదనంలో చేర్పించాలన్నారు. 14 సంవత్సరాల్లోపు పిల్లలతో పని చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. మార్కెట్, ఇటుకల తయారీ, స్టోన్ కంపెనీలు, క్రషర్ కంపెనీల్లో పనిచేస్తున్న బాలకార్మికులను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలని, ఆ దిశగా బాలల రక్షణకమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. బడికి దూరంగా ఉన్న పిల్లలు, మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఏనుమాముల మార్కెట్ ప్రాంతంలో మార్కెటింగ్, కార్మిక శాఖల అధికారులు సర్వే నిర్వహించి కార్మికుల పిల్లలను గుర్తించి వారి మాతృ భాషలో విద్య నేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జులై 1వ తేదీ నుండి నేటి వరకు 30 మంది బాల కార్మికులను రక్షించి వారికి పునరావాసం కల్పించడం జరిగిందని అధికారులు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు , విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ వసుధ, యాంటీ హ్యూమన్ ట్రాఫ్లికింగ్ యూనిట్, చైల్ లైన్, జిల్లా చైల్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ఫీవర్ సర్వే

### టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

### డాక్టర్ లు అందుబాటులో ఉండాలి

### దోమల నివారణకు నిరంతర చర్యలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 08, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ప్రణాళికాబద్ధంగా ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్॰ అన్నారు. మంగళవారం నుండి ప్రారంభమైన ఫీవర్ సర్వే ను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ముందుగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య





కేంద్రం కి వెళ్లిన కలెక్టర్100 రోజుల టీబీ ముక్తా భారత్ క్యాంపెయిన్ లో భాగం గా టీబీ బారిన పడిన వారిని అలాగే వ్యాధి లక్షణాలు ఉన్న వారిని ఎలా గుర్తిస్తున్నారు , యాక్షన్ ప్లాన్ ఎలా చేసారు, సరిపడా మెడిసన్ లు ఉన్నాయా, ల్యాబ్ లో నిరార్ధణ పరీక్ష కు కావలిసిన పరికరాలు ఉన్నాయా అని మెడికల్ అధికారులను అడిగి,ఆశ వర్కర్ లతో మాట్లాడి ఫీవర్ సర్వే పైన కలెక్టర్ పలు సూచనలు చేశారు. టి బి ముక్తా భారత్ అభియాన్ లో లో భాగంగా క్యాంపు లను నిర్వహించి టి బి బారిన పడిన వారిని అలాగే,వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించాలన్నారు. ప్రభావిత వ్యాధి గ్రస్తులను గుర్తించి పరీక్ష లు చేయించాలన్నారు.సీజనల్ వ్యాధుల దృష్ట్యా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం రోగులకు అందుబాటులో తెలిపారు. అనంతరం 13వ వార్డులో జరుగుతున్న ఫీవర్ సర్వే ను కలెక్టర్ పరిశీలించి జ్వరం, దగ్గు, ఒంటి నొప్పుల వంటి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు అందించాలన్నారు.ఇప్పటి వరకు ఎన్ని కేసులను గుర్తించారని అడిగి తెలుసు కున్నారు . ఇంటింటి ఫీవర్ సర్వేను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని మెడికల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. హెల్త్, మున్సిపల్, పంచాయతీ శాఖ అధికారులు తో మున్సిపాలిటీ లలో, గ్రామాలలో సమన్వయముగా పని చేసి, దోమలు వ్యాప్తి చెందకుండా డ్రై డే, యాంటీ లార్వాల్ స్ప్రే ప్రక్రియను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. జనగామ పట్టణానికి సంబందించి మెడికల్ అధికారులు 953 ఇళ్ల ల్లో ఫీవర్ సర్వే చేయగ 11 మంది జ్వరం బారిన పడినట్లు గుర్తించారు. కార్యక్రమం లో మెడికల్ అధికారి శ్రీ తేజ, సూపరవైజర్ రమేష్, ఇతర మెడికల్ సిబ్బంది తదితరు పాల్గొన్నారు

## ఎఫ్ఆర్ఎస్ విధానంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు నమోదు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ బాసిత్ నగర్ పాఠశాల, ఎంఆర్సీ, భవిత కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 08, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు నమోదును ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం-ఎఫ్ఆర్ఎస్ విధానంలో తప్పని సరిగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లోని బాసిత్ నగర్ ఉన్నత పాఠశాల, వడ్డేపల్లి లోని మండల రిసోర్స్ సెంటర్ (ఎంఆర్సి), భవిత కేంద్రం ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాసిత్ నగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు, ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల ముఖ గుర్తింపు నమోదు, పాఠ్య, రాత పుస్తకాలు, యూనిఫాం ల గురించిన వివరాలను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండుతున్న వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. మెనూ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంట చేసేందుకు గ్యాస్ కనెక్షన్ తీసుకున్నారా అని నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతులను కలెక్టర్ సం దర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ ప్రతిరోజు తప్పనిసరిగా విద్యార్థుల నమోదు ఎఫ్ ఆర్ ఎస్ విధానం లో చేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజ నాన్ని అందించాలన్నారు. అనంతరం వడ్డేపల్లి లోని మండల విద్యా వనరుల కేంద్రం ( ఎంఆర్సి), ప్రత్యేక అవసరాల గల పిల్లల వనరుల కేంద్రం, భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఎమ్మార్సీలో పనిచేస్తున్న సీఆర్పీల గురించిన వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు, కావాల్సిన వనరులు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ వివరాలను ఎంఈవో నెహ్రూ, సీఆర్పీలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మార్సీలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీలు ప్రభుత్వ పాఠశాలలల్లోని విద్యార్థుల హాజరు నమోదు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ గురించిన వివరాలను విద్యాశాఖ ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ల వారిగా ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆ కేంద్రంలోని విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజనం, ఆరోగ్యపరమైన విషయాలు, కేస్ డైరీ నమోదు గురించి కలెక్టర్ హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ, ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు. భవిత కేంద్రంలోని చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. భవిత కేంద్రం చిన్నారుల వివరాల కేసు డైరీ నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.








# వనం బాగుంటే.. మనం బాగుంటాం

### ఈ బృహత్ కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వాములు కావాలి
### పిల్లల పేరుతో రెండు మొక్కలు నాటండి
### మహోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపు



చెన్నారావుపేట, జులై 8, మేజర్ న్యూస్ సూర్య : పకృతినీ మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని దుగ్గొండి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటడమే ప్రభుత్వ లక్ష్యమని , లక్ష్యాన్ని పూర్తి చేయడానికి విద్యార్థులు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో రెండు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో ప్రతి ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని, మీ పిల్లలాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని అన్నారు. విద్యార్థులు భయాలన్నీ వదిలేసి కష్టపడి చదివి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి, మరో నలుగురికి తోడ్పడాలని కోరారు. కళాశాలలో పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం అవసరమైన పుస్తకాలు అందించేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, తాసిల్దార్ అభిద్ అలీ, ప్రిన్సిపాల్ జయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.








# విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే చదువు పై ఇష్టత పెరుగుతుంది
### క్రీడలలో పాల్గొంటే మరింత ఆరోగ్యవంతులుగా తయారవుతారు
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 08, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.మంగళవారం జనగామ పట్టణంలోని ధర్మ కంచ లో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అధికారులతో కలిసి సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్య పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసు కున్నారు. వారి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్ లో ఉన్నతంగా రాణించాలంటే ఇప్పుడినుండే ప్రణాళిక పెట్టుకొని చదవాలి. విద్యతో పాటు క్రీడలలో పాల్గొనాలని తెలిపారు. విద్యార్థుల నమోదును పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులు అవ్వాలన్నారు. విద్యార్థుల అనుమానాలను నివృత్తి పరుస్తూ, విద్యపై ఆసక్తి పెంపొందించాలన్నారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి భోజన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థకు సర్వే ప్రక్రియ వెన్నెముక లాంటిది

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 08 మేజర్ న్యూస్:సర్వే ప్రక్రియ రెవెన్యూ వ్యవస్థకు వెన్నుముక లాంటిద ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గనుల వృత్తి శిక్షణా కేంద్రంలో నిర్వహిస్తున్న లైసెనస్డ్ సర్వేయర్లు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడి, శిక్షణా కార్యక్రమం తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వే విషయంలో సంపూర్ణ అవగాహన అవసరమని, భూ సమస్యల పరిష్కారానికి సర్వే చాలా కీలకమని వివరించారు. సర్వేలో సరిగ్గా శాస్త్రీయంగా చేసి భూమి హద్దులు నిర్ణయించాల్సి ఉంటుందని, అందువల్ల శిక్షణా కార్యక్రమంలో సమగ్రమైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భూ కొలతలు, బౌండరీలు నిర్దేశించడం, భూ వివాదాలు నివారించడంలో సమగ్రమైన సర్వే కీలకమని తెలిపారు. సర్వేలో ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహనతో శిక్షణ పొందుతూ, భవిష్యత్తులో పటిష్టమైన సర్వే నిర్వహణకు మీరు ఆధారంగా నిలవాలన్నారు. అభ్యర్థుల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికీ లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడతుందని తెలిపారు. మన జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ కోసం మొత్తం 162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి విడతలో ఎంపిక చేసిన 87 మంది అభ్యర్థులకు మే 26వ తేదీ నుంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణా కాలం 50 పని రోజులు ఉంటుందని, శిక్షణా కాలంలో ఉదయం తరగతులు, సాయంత్రం క్షేత్రస్థాయిలో భూమి కొలతలు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ నెల 28, 29 తేదీల్లో ఫీల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్స్ రికారడ్స్ ఏడీ కుసుమ కుమారి, తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్లు గంగాధర్, గణేశ్ యాదవ్, రాములు, టెక్నికల్ సిబ్బంది పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నందిగామలో సామాజిక తనిఖీ గ్రామసభ




నల్లబెల్లి, జూలై 08, మేజర్ న్యూస్ సూర్య: నందిగామ గ్రామంలో 17వ విడత సామాజిక తనిఖీల్లో భాగముగా మంగళవారం ఏడుగురు రైతుల ఆయిల్ ఫామ్ ,మూడు చెరువుల పూడికతీత పనులు, నర్సరీ పనులను అధికారులు తనిఖీ చేశారు. 2024 ఏప్రిల్ నుండి మార్చి 2025 జరిగిన పనులన్నింటినీ తనిఖీ చేసిన అనంతరం గ్రామసభ నిర్వహించి పనులు నివేదికను గ్రామ ప్రజల కు తెలిపారు. తనిఖీలలో స్పెషల్ ఆఫీసర్ ఏ. వేణు, పంచాయతీ కార్యదర్శి వి, రాజు, డిఆర్పి పి రాజబాబు, టెక్నికల్ అసిస్టెంట్ సాయి కృష్ణ, ఫీల్ అసిస్టెంట్ టి విజయ రాణి ,కారోబార్ డి రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బ్యాండ్ కళాకారుల రాష్ట్ర సదస్సు ను
# విజయవంతం చేయాలి

### వాల్ పోస్టర్ ఆవిష్కరణ
### జిల్లా అధ్యక్షులు ఎండి అంకుష్

తాడ్వాయి జులై 8 మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల16 న హన్మకొండలో జరుగబోయే బ్యాౌడ్ కళాకారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ములుగు జిల్లా అధ్యక్షులు ఎం డి అంకుష్ పిలుపునిచ్చారు.తాడ్వాయి మండల కేంద్రంలో దోబే సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంకుష్ మాట్లాడుతు రాష్ట్రంలో బ్యాండ్ కళాకారులకు గుర్తింపు కార్డులను, ఉచిత వైద్య సౌకర్యం,బ్యాంకు లో సబ్సిడీ పై రెండు లక్షల రూపాయల వైద్యా పరికరాలు, ప్రమాద బీమా,ప్రభుత్వం మే శిక్షణ ఏర్పాటు చేయాలి,యాబై సంవత్సరాల పై బడిన వారికీ పింఛన్ ఇవ్వాలని,డి జే లను నిషేదించాల ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఊకె రాజు,సాంబయ్య, మౌకిడి రవీ పెనక సదానందం గంగారాజు,సురేష్ బాబు రావు, రమేష్ పూరషోత్తమ్ శ్రీను ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ సంపుటిక ఆవిష్కరణ



చిట్యాల, జూలై 8 మేజర్ న్యూస్: ఓపెన్ స్కూల్ సంపుటికను మంగళవారం మండల కేంద్రంలో ఎంఈఓ కోడెపాక రఘుపతి, ఐకెపి డిపిఎం గోవింద్ చౌహన్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ గ్రామాలలో చదువు మధ్యలో మాని వేసిన వారిని గుర్తించి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ లో అడ్మిషన్ తీసుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఓపెన్ స్కూల్ ను చదువు మధ్యలో మానివేసిన వయోజనులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎం లు ఊర్మిళా దేవి, ఝాన్సీ రాణి, ఐకెపి ఏపీఎం మం వజుల, మండల సమాఖ్య ప్రతినిధులు ఉమ, స్వప్న, నిర్మల, ఉపాధ్యాయులు శ్రీరాం రఘుపతి, బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్య, సి ఆర్ పి లు రాజు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రావాలి డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి




వర్ధన్నపేట జూలై 08 (మేజర్ న్యూస్ సూర్య) : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని ఎస్బీఐ బ్యాంక్ ముందు డ్రైనేజి నిర్మించకపోవడంతో వర్షపునీరు ఇంటిలోకి, షాపులలోకి వెళ్లి అంత గందరగోళంగా మారుతుందని వర్ధన్నపేట పట్టణ వాసులు ఎమ్మెల్యే రావాలి డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని ప్లెక్సీ బ్యానర్ తో రాహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఎస్బీఐ నుండి పెట్రోల్ పంపు వరకు మురుగునీరు కాలువ లేకపోవడంతో వర్షపు నీరు ఇంట్లో వాడుకన్న మురుగునీరు ఇంటి వరణంలోకి వచ్చిదర్వుసన వస్తుందని దీంతో వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని నచ్చజే పి వారిని పోలీసు స్టేషన్కు తరలించారు.

## మంత్రి ఇలాఖలో కరుమరుగైన
# ఆర్టీసీ కార్గో సేవలు

### కాటారంలో బస్టాండ్ సాకుతో ఉన్న కార్గో సేవలను నిలిపివేత
### మహాదేవపూర్ కు బస్టాండ్ ఉన్న సేవలు శూన్యం
### తీవ్ర ఇబ్బందికి లోనవుతున్న ప్రజలు
### పట్టించుకోని ఆర్టీసీ అధికారులు




మహాదేవపూర్ జులై 8 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టీసీ కార్గో సేవలు మంత్రి ఇలాఖ లో కనుమరుగయ్యాయని సామాన్య ప్రజలు ,వాణిజ్య వ్యాపారులు , ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ కేంద్రంలోని ప్రధాన మండలాలైన కాటారం మహాదేవపూర్ మండల కేంద్రాల్లో కార్గో సేవలు అందగా ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని ప్రజలు వాపుతున్నారు. గతంలో కాటారం, మహదేవ్పూర్ లో కార్గో సేవలు ఉన్నప్పటికీ బస్టాండ్ సాగుతో కాటారంలో, మరో ఇతర కారణాలతో మహాదేవపూర్ లో కార్గో సేవలను ఆర్టీసీ అధికారులు నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కార్గో సేవలను ప్రవేశపెట్టి టికెట్ల ఆదాయం తో పాటు ప్రత్యామ్నాయ ఆదాయం పెంచుకునే దిశగా ఆర్టీసీ చర్యలు చేపట్టింది. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన మంత్రిగా ఉన్న ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఏరియాలో ఆర్టీసీ సేవలను నిలిపివేయడం పట్ల ఆర్టీసీ అధికారులపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. హైదరాబాద్ , వరంగల్ , గుంటూరు, విజయవాడతో పాటు అనేక ప్రాంతాల నుండి భూపాలపల్లి జిల్లా వైపు రోజుకి వందలాది కార్గో పార్సల్ వస్తుంటాయి. కాటారం, మహదేవపూర్, చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు వాణిజ్య వ్యాపారులు అనేక పార్సెల్ సర్వీసులను తెప్పిస్తుంటారు కానీ మండల కేంద్రంలో ఆర్టీసీ కార్గో సేవలు లేనందున అత్యవసర పనులు ఏమున్న వదులుకొని జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిందే. ఇలా తరచూ పార్సెల్ సర్వీస్ కొరకు ప్రత్యేకించి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే డబ్బులతోపాటు విలువైన సమయం వృధా అవుతుందని వాణి వ్యాపారులు అధికారులు సామాన్య ప్రజనికం తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ఇలా ప్రతిసారి తరచూ జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే కొందరు వ్యాపారులు తమ షాపులను మూసి వేసుకొని మరి వెళ్లే పరిస్థితి నెలకొందని ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు గతంలో విధంగానే కాటారం, మహాదేవపూర్ లో ఆర్టీసీ కార్గో సేవలను పున: ప్రారంభించేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను
# త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



నడి కూడ జులై 9 మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు నడికూడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యక్రమం నందు మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. అంతకముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు.అనంతరం గ్రామాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు,ఇందిరమ్మ కమిటీ కలిసి సమీక్షించారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని



అన్నారు. మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# శిక్షణ సద్వినియోగం చేసుకొని

# ఆర్థిక స్వావలంబన పొందాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

పర్వతగిరి, జూలై 08, మేజర్ న్యూస్ సూర్య: కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణ పొందిన మహిళలు ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలో మదర్ తెరిసా మండల సమాఖ్య ఆధ్వర్యంలో నాబార్డ్ వరంగల్ వారి సహకారంతో గ్రామాల మహిళలకు వారం రోజుల పాటు నిర్వహించే కృత్రిమ ఆభరణాలు తయారు చేయడంలో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణను సద్వినియోగం చేసుకొని, తమ స్వంతంగా ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులు కావడానికి ఇది ఒక మంచి మార్గమని అన్నారు. ఆభరణాల నమూనాలను ఎలా రూపొందించాలో మరియు వివిధ పదార్థాలను ఉపయోగించి ఆభరణాలను ఎలా తయారు చేయాలో కూడా నేర్పిస్తారని అన్నారు. శిక్షణ పొందిన వారికి, తమ ఉత్పత్తులను ఎలా విక్రయించాలో కూడా సూచనలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈవో రామిరెడ్డి, ఎల్డీఎం




రాజు, డీఈవో జ్ఞానేశ్వర్ జర్నలిస్టు బరిగెల శివ తదితరులు పాల్గొన్నారు





## ఇసుక లారీలను ప్రధాన రహదారిపై నిలిపితే చర్యలు తప్పవు

### ఏఎస్పీ శివం ఉపాధ్యాయ



మంగపేట, జులై 8, సూర్య(మేజర్ న్యూస్):ఇసుక లారీలను ప్రధాన రహదారిపై నిలిపితే చర్యలు తప్పవని ఏటూరునాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. మంగళవారం టిఎస్ ఎండిసి ఏటూరునాగారం పిఓ మరియు మల్లూరు ఇసుక క్వారీ కాంట్రాక్టర్ తో ఏటూరునాగారం ఎస్పీ శివం ఉపాధ్యాయ మంగపేట పోలీసు ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ లారీలను పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన ప్రదేశంలో నిలపాలని అన్నారు. నిబంధనలు అతిక్రమించ రాదని సూచించారు. పరిమితికి మించి లారీలను ఆన్లైన్లో పెట్టొద్దని, సరైన పార్కింగ్ లేకుండా రోడ్డుపై వాహనాలు నిలిపడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ట్రాఫిక్ సమస్యలకు దారి తీసే విధంగా వాహనాలు రోడ్లపై నిలిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రైతులకు ఇబ్బందులు కలగొద్దు

### జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ



చెన్నారావుపేట, జులై 8, మేజర్ న్యూస్ సూర్య :రైతులకు యూరియా కొరత లేకుండా ప్రక్రియను పూర్తి చేస్తామని అందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అమీనాబాద్ సహకార సంఘాన్ని సందర్శించారు. అనంతరం సంఘం యొక్క పనితీరును పరిశీలించి రైతులకు అందుతున్న సేవలు గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎరువులు, విత్తనాలు, రుణాల వంటి వ్యవసాయ ఇన్పుట్ లు రైతులకు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రైతులకు యూరియా కొరత లేదన్నారు.జిల్లాల్లో యూరియా సరఫరా చేస్తున్నామని, వ్యవసాయ అధికారుల సలహాల మేరకు రైతులు యూరియాను వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ జ్యోతి, పిఏసిఎస్ చైర్మన్ మురారి రవి, సంఘ సిబ్బంది ఎల్లయ్య, అశోక్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో నియంతలా సీతక్క పాలన

**చుక్క రమేష్ ఆత్మహత్యలో ఏ 1 ముద్దాయి సీతక్కే**

**పోలీస్ యాక్ట్ పేద ప్రజలకు, బిఆర్ఎస్ నేతలకేనా కాంగ్రెస్ వారికి వర్తించవా**

**తమ పార్టీ కార్యకర్తలను బెదిరిస్తే ప్రతిఘటన తప్పదు**

**నిజాలు మాట్లాడటంలో సీతక్క ఆత్మ విమర్శ చేసుకోవాలి**

**సీతక్క అబద్దాలలో కాదు.. అభివృద్ధిలో చిత్తశుద్ధి చూపాలి**

**ఆదివాసుల పేరుతో సీతక్క సానుభూతి సంపాదించుకుంటున్నారు**

**సమ్మక్క సారలమ్మ తల్లుల గద్దెల సాక్షిగా నిజాలు మాట్లాడదాం.. కొడుకు కొట్టినట్టు వార్తలు వస్తున్న వ్యక్తిగతంగా తాము రాజకీయం చేయట్లేదు**

**కాంగ్రెస్ పాలన, సీతక్క పై బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆగ్రహం**

ములుగు, సూర్య ప్రతినిధి జులై 8 (మేజర్ న్యూస్): జిల్లాలో మంత్రి సీతక్క నియంతలా పాలిస్తుందని, పోలీస్ ఆక్ట్ పేరుతో పేద ప్రజలను, బిఆర్ఎస్ నేతలను మంత్రి సీతక్క ఇబ్బందులకు గురి చేస్తుందని బి.ఆర్.ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం స్థానిక నేతలతో కలిసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ మంత్రి సీతక్క తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు శవ రాజకీయాలు, విమర్శలు చేస్తున్నారని ఇందిరమ్మ ఇల్లు రాలేదని సోషల్



మీడియాలో ప్రశ్నించిన పాపానికి, మంత్రి సీతక్క స్థానికులకు ఏమి లబ్ధి చేకూర్చడం లేదని చుక్క రమేష్ అన్న వ్యక్తి ప్రశ్నిస్తే అతను ఆత్మహత్య చేసుకునేలా స్థానిక కాంగ్రెస్ నేతలను ఉసిగొలిపిన మంత్రి సీతక్క చుక్క రమేష్ బలవన్మరణానికి మంత్రి సీతకే ప్రధాన కారణం అని ఆరోపించారు. అందుకే సీతక్క పై ఏ 1 ముద్దాయిగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చుక్క రమేష్ ఫోన్ పై విచారణ జరిపి ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపాలని డిమాండ్ చేశారు. తాను పరామర్శించేందుకు వెళ్లలేదని ఆరోపిస్తున్న సీతక్క తనను అంత్యక్రియలు అయ్యే వరకు పోలీస్ కస్టడీ లోనే ఉంచడం నిజం కాదా అని ప్రశ్నించారు. సీతక్క నియంతల వ్యవహరించడం వల్ల జిల్లా అధికార యంత్రాంగం సైతం ఇబ్బందులు పడుతుందని పడుతున్నారని అన్నారు. నిత్యం అబద్ధాలు చెబుతూ ఆదివాసి ఆడబిడ్డగా సానుభూతి సంపాదించుకుంటూ పబ్బం గడుపుతున్నారు తప్ప నిజమైన అభివృద్ధి చేసింది ఏమీ లేదని ఆమె ఆరోపించారు. ఇప్పటివరకు ఎన్నికల హామీలో ఇచ్చిన బంగారం, స్కూటీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తాము శాంతియుతంగా ప్రజా నిరసన కార్యక్రమానికి చేపడుతుంటే అక్రమంగా అరెస్టు కాంగ్రెస్ పార్టీ నేతలకు ఎస్కార్ట్ ఇచ్చి ర్యాలీ నిర్వహించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నష్టపోయిన రైతులకు ప్రైవేట్ కంపెనీ పరిహారం అందిస్తే సీతక్క ఫోటోలకు ఫోజులిచ్చారు తప్ప రైతులకు ఏం న్యాయం చేశారని, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు పరిహారం ఇవ్వలేదని ఫోటోలకు మాత్రం ఫోజులిస్తున్నారని దుయ్యబట్టారు. కొండాయి గ్రామానికి వంతెన నిర్మాణం, ఎటురునాగారం కరకట్ట నిర్మాణం చేపట్టి ములుగు జిల్లాలో అభివృద్ధిలో పోటీ పడాల తప్ప అబద్దాలలో పోటీ వద్దని హితవు పలికారు. సీతక్క పై మావోయిస్టు లేక విడుదల చేస్తే ఇప్పటివరకు ఆ లేక పై విచారణ జరపలేదని టిఆర్ఎస్ నేతలపై ఆరోపణలు చేస్తున్నారని నిజాలు తెల్చి అవకాశం, అధికారం ఉన్న ఎందుకు మావోయిస్టుల లేక పై విచారణ చేపట్టడం లేదని ప్రశ్నించారు. ములుగు జిల్లాను ప్రకటించింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ములుగులో మెడికల్ కాలేజీ, ఏటూరు నగరాన్ని డివిజన్ కేంద్రంగా ప్రకటించడం, ఫైర్ స్టేషన్ మంజూరు చేయడం, మల్లంపల్లిని మండలంగా ప్రకటించడం తమ పార్టీ చేసిన అభివృద్ధిగా ఆమె తెలిపారు. అనంతరం మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ నేత రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా నిరసన సందర్భంగా తమ నేతలు పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి లపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ విమర్శించడం సిగ్గుచేటని, ఆయనకు ఆ స్థాయి, అర్హత లేవని అన్నారు. 2012లో దొంగ సర్టిఫికెట్లు తయారుచేసి అరెస్టయి జైలు పాలైన వ్యక్తి తమ నేతలను విమర్శించడం సిగ్గుమాలిన చర్య అని అశోక్ చేసిన అవినీతి, అక్రమల చిట్టా తమ దగ్గర ఉందని పాత్రికేయుల సాక్షిగా చర్చకు వస్తే సాక్షాలతో సహా నిరూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నామని లేనిపక్షంలో తమ నేతలపై చేసిన ఆరోపణలకు పైడాకుల అశోక్ బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సానికొమ్మ రమేష్ రెడ్డి, ఆకుతోట చంద్రమౌళి, పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్య కి పెద్దపీత

## ఇంటర్ అడ్మిషన్ లు పెరగాలి
## పదవ తరగతి పాస్ అయిన విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చేరాలి
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 08, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ విద్య సంస్థలలోనే ఉచితంగా మెరుగైన విద్య దొరుకుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో ఇంటర్ అడ్మిషన్ లపై ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రివ్యూ లో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ అడ్మిషన్ల కోసం





స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఎన్రోల్ మెంట్, మైనర్ రిపేర్ లు , విద్యార్తుల వసతి, ఇతర మౌలిక సదుపాయాలు తదితర అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. జూనియర్ కళాశాలలో పూర్తి స్థాయి అడ్మిషన్స్ లు జరిగేలా చర్యలు తీసుకోవాలని, పదవ తరగతి పాస్ అయిన ప్రతీ విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదివేల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అవసరం ఉన్న విద్యార్థులకు వివిధ సంక్షేమ హాస్టల్ లో వసతి సౌకర్యాలను కూడా కల్పించాలన్నారు. జూనియర్ కళాశాలలో సివిల్ వర్క్, విద్యుత్ సరఫరా, పారిశుధ్య, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన, మైనర్ రిపేర్ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, నిధులను సద్వినియోగం చేసుకుంటూ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని కళాశాల లలో సౌకర్యాలు ఉండాలని తెలిపారు. లెక్చరర్స్ కూడా సకాలంలో కళాశాలకు హాజరు కావాలన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల సామర్థ్యన్ని పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. సమావేశం లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్, డి. ఈ. ఓ, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు

# బీసీ వసతి గృహం పనులు వేగవంతం చేయాలి



## కలెక్టర్ రాహుల్ శర్మ
## భవన నిర్మాణ పనులు పరిశీలన

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 08 మేజర్ న్యూస్: సుభాష్ కాలనీలో నిర్మాణంలో ఉన్న బీసీ బాలురు, బాలికల వసతి గృహాం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం అయన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహ





నిర్మాణ పనుల పురోగతిని పంచాయతి రాజ్ ఈఈని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఆలస్యానికి కారణాలు ఏమిటని కలెక్టర్ ప్రశ్నించగా మొత్తం 8 గదుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్ గదులను ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల నాణ్యత, వేగంపై పలు సూచనలు చేశారు. నిబంధనలకు అనుగుణంగా, వేగంగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 08, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం సందర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూములకు వేసి ఉన్న సీల్ లను, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా, పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 08, మేజర్ న్యూస్ సూర్య: నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ॾ అన్నారు. మంగళవారం జనగామ మున్సిపాలిటీ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు . ఇందులో భాగంగా మున్సిపాలిటీ లోని 21 వ వార్డు కుర్మవాడ లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందని, కడు నిరుపేద కుటుంబం అయిన మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండని పర్ష సాయి అనే దివ్యాంగుడి తల్లిదండ్రులు గ్రీవెన్స్ లో వినతి సమర్పించిన విషయం విదితమే. ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది.మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన లో భాగంగా వారి ఇంటి నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.దశల వారీగా ప్రభుత్వం నగదును జమ చేస్తుందన్నారు. కార్యక్రమం లో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెను, జిల్లా మహా సభలను విజయవంతం చేయాలి: సీపీఐ



ఏటూరునాగారం, జులై 08 (మేజర్ న్యూస్ సూర్య): ఏటూర్ నాగారం సిపిఐ పార్టీ మండల మహాసభలు మంగళవారం గ్యాస్ గోడౌన్ ఆవరణలో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై, వ్యక్తులపై జిల్లా కార్యదర్శి పాల్గొని చర్చించడం జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు పాల్గొని వారి సమస్యలపై మల్లికార్జునరావు చెప్పినటువంటి విషయాన్ని పూర్తిగా ఏకీభవించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా ఎండి నాసర్, కందగట్ల సత్యనారాయణ తదితరులని తొమ్మిది మందితో కార్యవర్గం మరియు కౌన్సిలింగ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్మికులు, గ్యాస్ గోడౌన్ కార్మికులు, ఏటూరు నాగారం కు సంబంధించినటువంటి రైతు సంఘం నాయకులు తదితర గ్రామాల నుంచి హాజరైన ఇట్టి సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్నటువంటి కార్మికులపై ఆగడాలను అరికట్టాలని, ప్రస్తుతం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్నటువంటి తొమ్మిదో తారీఖు జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. వచ్చేనెల ఆగస్టు 5వ తారీఖున జరగబోయే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా మల్లికార్జునరావు కోరటం జరిగింది. అదే సందర్భంలో ప్రస్తుతం జరుగుతున్న టువంటి ఖగారు ఏదైతే ఉందో దానిని నిలుపుదల చేసి మావోయిస్టులతో చర్చలు జరిపి, సమస్యలపై సానుకూలంగా స్పందించి వారికి విముక్తి కలిగించాలని కోరారు. ఇదే సందర్భంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో గోదావరి ముంపుకు గురయ్యే ప్రాంతాల్లో కరకట్టను నిర్మించాలని, విలువైన కోతకు గురికాకుండా రైతులను కాపాడాలని,కార్మికుల ఏ సమస్యలున్నాయో ఆ సమస్యలను పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలైన డబుల్ బెడ్రూమ్ ఇల్లు, అట్లనే కార్మికులకు కోరిన విధమైనటువంటి సమన్వయచమైన కోరికలు తీర్చాలని వృద్ధాప్య పెన్షన్లు పెంచాలని, పేదలకు, ఇల్లు లేని వారికి డబల్ బెడ్ రూమ్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, స్థలం కలిగినటువంటి వారికి ఐదు లక్షల ఇవ్వాలని లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టి ఇవ్వాలని కోరడం జరిగింది.

ఈ సందర్భంగా పోడు భూలకు పట్టాలు ఇవ్వాలని భూభారతి ఏదైతే ఉందో గతంలో జరిగిన పొరపాటు జరగకుండా ఇప్పుడు వాటిని సరిదిద్ది ఏ రకమైన ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ సందర్భంగా కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్యలపై పేదలపై కనికరం చూపి భవిష్యత్తులో మీరు మంచి పేరు తెచ్చుకోవాలని సందర్భంగా తెలియ జేశారు. ఇందులో పాల్గొన్న నాయకులు మరియు శ్రీనివాస్ కొమరయ్య రాములు ఎండినాస్కర్ ప్రసాద్ తదితర ముఖ్య కార్యకర్తలు వివిధ గ్రామాల నుంచి ఒక 25 మంది పాల్గొని అందులో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

## మృతదేహానికి నివాళులు..



చెన్నారావుపేట, జులై 8, మేజర్ న్యూస్ సూర్య : మండల పరిధిలోని నంబర్ 1 కాలనీ చెందిన బొమ్మ కంటి కొమ్మలు (60) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఆదివారం స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ నాయకుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బర్ల దేవదాసు, పి ఎ సి ఎస్ డైరెక్టర్ జంగిలి రాజు, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి అనిల్, నర్మెట్ట సాంబయ్య, ఆకులపల్లి సుదర్శన్, జంగిలి రమేష్, బరేపాక నవీన్, మట్టెవాడ మస్తాన్, జంగిల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్సన్ పల్లి లో ఉచిత వైద్య శిబిరం

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### వైద్యాధికారి వినయ్ భాస్కర్



మల్హార్, జులై 08 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం లోని అన్సన్ పల్లి గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాడిచర్ల వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పాల్గొని మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు లో 76 మంది పెషేంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. గ్రామ ప్రజలకు వర్ష కాలం సీజన్ లో పాటించాలిసిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాదుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో వైద్యధికారి డాక్టర్ వినయ్ భాస్కర్, హెల్త్ సూపర్ వైజర్, పంచాయతీ సెక్రటరీ,హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం ముఖ్య లక్ష్యం పచ్చదనం : ఎంపీడీవో




చెన్నారావుపేట, జులై 8, మేజర్ న్యూస్ సూర్య :మొక్కలు నాటడంతో సకాలంలో వర్షాలు పడతాయని మండల ఎంపీడీవో నల్లా శ్రీవాణి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగాపురం జడ్.పి.హెచ్. ఎస్ పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆమె మా ట్లాడుతూ. ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రెండు మొక్కలు నాటాలని వాటి ద్వారా ప్రాణకోటికి ఆక్సిజన్ అందుతుందన్నారు.మొక్కలు నాటడంతో ఎండ వేడి తగ్గుతుందని, తద్వారా సకాలంలో వర్షాలు పడతాయని అన్నారు. ప్రస్తుత వాతావరణ మార్పుకు మొక్కలు పెంచడం అవసరం సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సలీం, గ్రామ కార్యదర్శి అనిత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అవెంజర్ ఓరుగంటి పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

### తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్



కాటారం, జులై 09, మేజర్ సూర్య న్యూస్ : జులై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మిక, కర్షక వర్గాలు విజయ వ ంతం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం కాటారంలో పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ నేటి దేశవ్యాప్తంగా చేపట్టబోయే సార్వత్రిక ఒక్క రోజు సమ్మె ను జయప్రదం చేయాలని తెలిపారు. మోడీ ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల న్యాయమైన చట్టా లకు తూట్లు పొడిచారని. దీనికి నిరసనగా జులై 9, 2025. న కార్మిక లోకం ఒక్కరోజు మెరుపు సమ్మెకు పిలుపుని వ్వడం మంచి పరిణామమని. దీనికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ సంఘీభావం తెలుపుతూ తమ శ్రేణుల ను ఆ సమ్మెలో పాల్గొనాలని, పిలుపునిచ్చినట్లు పేర్కొ న్నారు. దేశవ్యాప్తంగా గల అశేష సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల న్యాయమైన కోర్కెల సాధనకు ఈ సమ్మె నిలబడాలని, తద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థకు రేపు చేపట్టబోయే సమ్మె శాశ్వత ముప్పుగా నిలిచేలా కార్మిక సంఘాలు మార్గ నిర్దేశం చేయాలని కోరారు. అప్పుడు మాత్రమే కార్మిక వర్గానికి,కార్మిక చట్టాలకు బలం చేకూరుతుందని ,కార్మిక రాజ్య స్థాపన వైపు అడుగులు వేసిన వాళ్ళం అవుతామని తెలంగాణ ప్రజా ఫ్రంట్ తరపున కోరారు. అన్ని వర్గాల కార్మికులు,కర్షకులు సమ్మెను,భాగస్వాములు కావాలని కిరణ్ పిలుపునిచ్చారు.



## కుక్కల దాడిలో గొర్రెలు, మేకలు మృత్యువాత



కాటారం, జూలై 08, మేజర్ సూర్య న్యూస్: గొర్రెలు, మేకలపై కుక్కలు దాడి చేశాయి. కుక్కల దాడిలో నాలుగు గొర్రెలు, మేక లు మృతి చెందాయి. ఈ సంఘట కాటారం మండలం దామరకుంట గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దామరకుంట గ్రామానికి చెందిన ఈరవేని సమ్మయ్య, కటకం శ్రీనివాస్ కు మేకలు గొర్రెలు ఉన్నాయి. గ్రామం బయట దొడ్డిని ఏర్పాటు చేసుకున్నారు. సోమవారం రాత్రి ఇనుప గ్రిల్ లో ఉన్న గొర్రెలు, మేకలపై కుక్కలు దాడి చేసి నాలుగు గొర్రెలు , రెండు గొర్రె పిల్లలు, ఒక మేక ను చంపి వేశాయని, మరో మూడు గొర్రెలను తీవ్రంగా గాయపరిచాయని ఆందోళన వ్యక్తం చేశారు. చనిపోయిన గొర్రెల, మేకల విలువ సుమారు రూ. 50 వేలు ఉంటాయని తెలిపారు. గొర్ల జీవనాధారంగా బ్రతుకుతున్న తమకు గొర్రెల మృతి బాధ కలిగిస్తుందని వాపోయారు. సంబంధిత అధికారులు కుక్కలను నియంత్రించే చర్యలను చేపట్టాలని, గొర్రె పిల్లలు, మేక లు కుక్కల దాడిలో మృతి చెందిన ప్రభుత్వం తమకు పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

# బీఆర్ఎస్ నాయకుల మాయమాటలకు ప్రజలు మోసపోవద్దు

**బిఆర్ఎస్ నాయకుల మాటలు**
**విని ఆత్మహత్యలు చేసుకోవద్దు**
**బి ఆర్ ఎస్ నాయకులు అబద్ధాలు**
**చెప్పి ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుండ్రు**
**అసత్య ఆరోపణలు విమర్శలు అసత్య ప్రచారాలు బిఆర్ఎస్**
**బిజెపి నాయకులు మానుకోవాలి**
**పేద ప్రజలకు ఇండ్లు ఇప్పించాలనే**
**కనీస సోయి లేని బి ఆర్ ఎస్ నాయకులు**
**బిఆర్ఎస్ నాయకులు సీతక్క పై**
**ఆరోపణలు చేసి మాట్లాడడం సిగ్గుచేటు**
**ఇంకోసారి సీతక్క ను విమర్శిస్తే మాత్రం సహించేది లేదు**
**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు**



ఏటూరునాగారం, జులై 08 ( మేజర్ న్యూస్ సూర్య ):కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్న తరుణంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు. ప్రజల్లోకి పోవడంతో ప్రజలు ఆనందంలో ఉన్నారని ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటపట రఘు అన్నారు.ఏటూరు నాగారం మండల కేంద్రంలో మంగళవారం నిరుపేద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి అర్హులైన నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు రావడం చూసి జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు అక్కస్సుతో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పై సీతక్కపై తప్పుడు ఆరోపణలు చేస్తూ విమర్శలు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో అన్యాయం జరిగిందని ఇందిరమ్మ కమిటీలు అనే చూపిస్తుండ్రు. మరి గెజిటెడ్ అధికారులతో సర్వే చేయించి ఆన్లైన్ పోర్టల్ సైట్ లో పొందుపరిచిన జాబితా ఆన్లైన్ లో అర్హులు కాదా. అని యాప్ ద్వారా వస్తుంది మళ్ళీ లైవ్ 1 లైవ్ 2.లైవ్ 3 వస్తుంది. దానిలో నిరుపేదలైన లైవ్ వన్ లో అర్హులు గుర్తించి ఇస్తున్నారు కమిటీతో అన్యాయం ఎక్కడ జరగలేదన్నారు. ప్రజా పాలన ప్రభుత్వఇసుక దందా అంటున్నారు. లక్ష్మణ్ బాబు మేము పర్మిషన్ ఇసుక క్వారీలకు గిరిజన సొసైటీల ద్వారా. పిసా గ్రామసభల ద్వారా. ఎన్నిక చేయబడిన దానికి పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పర్మిషన్ ఇచ్చిన



ఇసుక క్వారీలే నడుస్తున్నాయి.పేదల ఇండ్లు కులకొట్టిన పార్టీ. పోడు భూములలో హరితహారం పేరా వందలాది ఎకరాలు తీసుకొని మొక్కలు పెట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అన్నారు.మల్లంపల్లి మండలం సీతక్క చోరువతోనే జగదీష్ అన్న కుసుమ పేరుతో వచ్చిందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చింది కాదన్నారు.పోలీస్ యాక్ట్పోలీస్ వ్యవస్థ రూపొందిన కాడి నుండి పోలీస్ యాక్ట్ అమల్లో ఉంది.టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంపీ ఎలక్షన్లో మీ ఇంటి ముందు డాన్సులు చేసినందుకుఎలక్షన్ ప్రచారంలో 18 మంది కాంగ్రెస్ నాయకుల పై అక్రమ కేసులు పెట్టించినది మీరు కాదా అన్నారు. ఎమ్మెల్యే ఎలక్షన్లో జడ్పీహెచ్ఎస్ స్కూల్ వద్ద పోలీసులతో కొట్టించావు. బూతులల్లో కేసీఆర్ కేటీఆర్. లా రౌడీయిజం చేశావు. నీవు చేస్తే న్యాయం మేము న్యాయంగా ఉన్నా కూడా అన్యాయం అంటున్నావ్. కరోనా కష్ట కాలంలో వరదలు వచ్చినప్పుడు ఎక్కడున్నావ్ లక్ష్మి బాబు,కొండా యి వరదల్లో 8 మంది చనిపోతే ఎక్కడ ఉన్నారు.అంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా ప్రజల ఆదరణ పొందడంతో జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై. సీతక్క పై. జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కనాటినుండి నేటి వరకు విజయవంతంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు. ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తుంది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు మెరుగైన వైద్య సేవలు.గృహజ్యోతి.ఉచిత విద్యుత్ 200 యూనిట్లు. రూ.. 500లకే గ్యాస్ సిలిండర్. రైతు భరోసా. 15.000.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. ఇందిరమ్మ ఇల్లు. ములుగు నియోజకవర్గానికి 5000. కొత్త రేషన్ కార్డులు పంపిణీ. కుటుంబ సభ్యుల యాడింగ్ వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు. యువ వికాసం విద్యార్థులకు ఐదు లక్షలు విద్య సహాయం. క్రాప్ లోన్స్. రూ 31.000కోట్లు క్రమంగా అమలు.చేయూత పథకం. రూ.. 10లక్షలు హెల్త్ బీమా. సబ్సిడీ సన్న బియ్యం 6 కేజీలు ప్రతినెల ఒకరికి. నెలకు రూ 10.665.కోట్లు ఖర్చు.2.81కోటి ప్రజలకు కలుపుకూొది ఎస్సీ ఎస్టీ ఫండ్ లు..రూ 17.169కోట్లు.భూ భారతి. భూ హక్కుల కొత్త చట్టం. ఏటూరు నాగారం లో ఏడు కోట్ల రూపాయలతో బస్ డిపో నిర్మాణం. ఏటూరు నాగారం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుండి ప్రతి గల్లి గల్లికి సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగింది. దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగింది. ఏటురూ నాగారం మండలం లోని కొండాయి బ్రిడ్జికి నిధులు కేటాయింపు బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నవి.అంగనవాడి భవనాలు మరమ్మత్తులకు నిధులు కేటాయింపు. ఏటూరు నాగారం మండలం మహిళలకు ఆర్టీసీ బస్సు అందించడం జరిగింది. ఏటూరు నాగారం సామాజిక వైద్యశాల 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి.నూతన డయాలసిస్ సెంటర్. నూతన భవనం ఏర్పాటు. రక్త నిధి కేంద్రం ఏర్పాటు. చేయడం జరిగింది. ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి అంటేనే సీతక్క. సీతక్క అంటేనే అభివృద్ధి. అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, గంపల శివ. మండల ఉపాధ్యక్షులు వీసం నర్సయ్య,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ వలియాబీ - సలీం,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ,గికూరు భాగ్య,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్ కుమార్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్,మామిడి రాంబాబు,పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి,చింతకింది రాజు,పడిదాల హన్మంత్,నగవత్ కిరణ్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, గణేష్,చంటి,తిప్పనపెల్లి రవీందర్,వావిలాల సుదర్శన్,టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి,కుక్కల రాములు,ఎండీ సిరాజ్,దుర్గం అర్జున్, భరత్,వికాస్, రమేష్,అత్కూరి బిక్షపతి, సద్దాం, నాగార్జున్, వాసం రాంబాబు,పెద్ది రాజబాబు, జిమిడా కళ్యాణ్, జనగాం చెన్నేష్,బత్తుల సంపత్,సర్దార్, శ్యామ్, శ్రీకాంత్,కొండాయి రమేష్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,మండల ప్రధాన కార్యదర్శి వాసం రాంబాబు, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ, యూత్ నాయకులు కిరణ్, గణేష్, అలీ,రమేష్,ప్రవీణ్,సర్దార్, రవీందర్,తరుణ్, రాజు కుమార్, చంటి,సంపత్,జగన్,నాగార్జున,అనిల్,సద్దాం,రమేష్, శ్యామ్, వికాస్,కళ్యాణ్, చెన్నేశ్, అర్జున్, శ్రీకాంత్,జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, మాజీ ప్రజా ప్రతినిధులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియ

**పరకాల ఆర్డిఓ - డాక్టర్ కె. నారాయణ**



గీసుగొండ జులై 08 మేజర్ న్యూస్ (సూర్య): పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత బియల్ఓ లదే నని పరకాల ఆర్.డి.ఓ డాక్టర్ కన్నం నారాయణ అన్నారు.ఓటర్ల జాబితా,ఎన్నికల నిబంధనల పై గీసుకొండ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం బి ఎల్ ఓ లకు అవగాహన కల్పించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల తొలగింపు విషయంలో బి యల్ ఓ లు ఎన్నికల నియమావళిని అనుసరించాలని తెలిపారు.ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియ అని అందరికీ అవగాహన కల్పించాలన్నారు.ఓటర్ల బదిలీ,మార్పులు,చేర్పులు,నమోదు పై శిక్షణ పొందిన ట్రైనర్లు వివరించారు.ఈ కార్యక్రమములో తహసీల్దార్ యం డి రియాజుద్దిన్, డిటీ రవీందర్ రావు,సూర్య ప్రకాష్,భద్రయ్య,ఆర్ ఐ లు సాంబయ్య,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద నుండి కాపాడండి.!

**తహసీల్దార్ కు వినతిని అందజేసిన గ్రామస్తులు**

మల్హార్, జూలై 08 మేజర్ న్యూస్ సూర్య : కోతుల బెడద నుండి తమను కాపాడాలని వాటిని నుండి రక్షించేందుకు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేసి గ్రామంలో కోతులు లేకుండా చర్యలు తీసుకోవాలని తాడిచర్ల గ్రామానికి చెందిన తాండ్ర మార్కు, గోనె రవింధర్ రావు మంగళవారం మండల తహసీల్దార్ కె రవి కుమార్ కు. తాడిచర్ల పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి లకు వినతిపత్రం అందజేశారు. తాడిచెర్ల గ్రామంలో కోతుల సంచారం ఎక్కువగా ఉందని పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరినీ కరుస్తున్నాయని ఇండ్లలోకి చొరబడి వంట సామాగ్రిని నాశనం చేస్తున్నాయని వాటి బెడద నుండి రక్షించి గ్రామం నుండి అటవీ లోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వారి వెంట పలువురు తాడిచర్ల గ్రామస్తులు ఉన్నారు.



# ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించాలి

### వర్ధన్నపేటలో ఉత్సవ భరితంగా మహిళా శక్తి సంబరాలు

### సెర్ప్ -డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎం అనిల్




వర్ధన్నపేట జులై 08 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ ఈనెల 7 నుండి 16 వరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలను అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని డిఆర్డిఏ - సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎం అనిల్ వివో అధ్యక్ష కార్యదర్శులకు సూచించారు. మంగళవారం వర్ధన్నపేట మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలు ఉత్సవ భరితమైన వాతావరణంలో ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ - సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎం అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించి సంవత్సరాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో మహిళా సమైక్యలకు ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ పంపులు, మహిళా శక్తి క్యాంటీన్ల మొదలగు వాటి నిర్వహణ బాధ్యతలతో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ సంబరాల వేడుకల్లో స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, లోను బీమా, ప్రమాద బీమా తోపాటు బస్సుల నిర్వహణ ద్వారా వచ్చిన లాభాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి ప్రత్యేక కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో సుస్థిరత సాధించాలని కోరారు. అనంతరం వివిధ వ్యాపార వాణిజ్య రంగాల్లో రాణిస్తున్న ఉత్తమ ఎంట్రప్రెనర్లను శాలువులతో ఘనంగా సన్మానించారు. ఆటపాటల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో మహిళలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వీర్ల వేణు సీసీలు గోలి కొమురయ్య, రమేష్, అనిల్ స్వామి మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు వివిధ గ్రామాల వివో ఏల యూనియన్ మండల ప్రతినిధులు చీకటి కవిత లెక్కల జ్యోతి మండల పద్మ వివిధ గ్రామాల గ్రామైక్య సంఘాల అధ్యక్షులు వివోఏలు మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ విద్యార్థులకు డైరీలు పంపిణీ



వర్ధన్నపేట జూలై 8 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద పి ఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం విజయ తమ సొంత ఖర్చులతో పాఠశాల పేరు ముఖచిత్రంతో కూడిన 150 డైరీలను ముద్రించి విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం విజయ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కావలసిన నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు తల్లిదండ్రుల పర్యవేక్షణలో చదువుకోవడానికి వీలుగా ఏర్పాటు చేసిన హోమ్వోవర్క్ లకు సంబంధించిన డైరీలను నాణ్యమైన అందమైన రంగులతో ముద్రించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ కృష్ణ, మమత, సుజాత, శ్రీనివాస్ రావు, సీతారాం రెడ్డి, హాసన్ అలీ ,కిషోర్ కుమార్ ,శరవన్ ,అంజయ్య, శ్రీధర్ ,భవాని ,స్వామి, రంజిత్, శంకర్, రాజు తదితరులు ఉన్నారు.




## పీహెచ్‌డీ అందుకున్న రఫీ కి ఘన సన్మానం



చిట్యాల, జులై 8 మేజర్ న్యూస్: మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మహ్మద్ రఫీని ఉపాధ్యాయ బృందం మంగళవారం ఘనంగా సన్మానించింది. కాకతీయ విశ్వవిద్యాలయం 23వ స్నాతకోత్సవంలో తెలుగు విభాగంలో పరిశోధన పూర్తి చేసిన సందర్భంగా గవర్నర్ విష్ణు దేవ్ వర్మ నుంచి పి హెచ్ డి డాక్టర్ పట్టాను అందుకున్నారు. డాక్టరేట్ పట్టా అందుకున్న మహమ్మద్ రఫీని మంగళ వారం పాఠశాలల ఉపాధ్యాయ బృందం సన్మానించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మహమ్మద్ రఫీ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదు గా పి హెచ్ డి పట్టా పొందడం సంతోషకరమన్నారు. పరిశోధన జ్ఞానం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేసేలా వారి బోధన ప్రభావంతంగా విద్యార్థులకు ఉపయోగపడాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు మమత, ఉమాదేవి, స్వరూప, రవీందర్, శ్రీనివాస్, యోగానంద చారి పాల్గొన్నారు.

# ఎక్కెలా గ్రామంలో ప్రభుత్వ భూమి పరిశీలన

**ఏటూరు నాగారంలో వెజ్ నాన్వెజ్ మార్కెట్ ఏర్పాటు కు స్థల పరిశీలన**

**వన సంరక్షణ సమితి ఏర్పాటుపై రైతులకు అవగాహన**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





ఏటూరునాగారం. జులై 8. మేజర్ న్యూస్ సూర్య : జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి ఏటూరునాగారం మండలం లోని ఎక్కెల గ్రామంలో మంగళవారం రోజున ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి నది ప్రవాహ ప్రాంతం భూటారం ముంపు ప్రాంత గ్రామస్తులకు నివాస స్థలం కేటాయించుటకు స్థల పరిశీలన చేసి పూర్తి నివేదిక సమర్పించాలని సంబంధిత తహసిల్దార్ ను ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలో ఫారెస్ట్ గెస్ట్ హౌస్ సమీపన ఉన్న ఫారెస్ట్ నర్సరీ ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఏటూరు నాగారంలో వెజ్ నాన్వెజ్ మార్కెట్ ఏర్పాటు కొరకు ల్యాండ్ సర్వే చేసి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలిసి చిన్నబోయినపల్లి సర్వే నెంబర్.98 అటవీ భూ సాగుదారులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇవ్వడానికి వీలు లేనందున అటవి సంరక్షణ సమితి ఏర్పాటు వలన కలుగు లాభాలను 70 మంది రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వర్, ఎం పి ఓ, ఆర్ ఐ, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహితంగా సంక్షేమ పథకాల అమలు: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ఇదేనా తెలంగాణ సంస్కృతి, తెలంగాణ బాష**

**సిగ్గు లజ్జా లేకుండా చేసిన వ్యాఖ్యల ద్వారా మీ లేకి తనం కనిపిస్తుంది**

**10ఏళ్ల పాలనలో అవినీతి, అక్రమాల ద్వారా వేల కోట్ల ఆస్తులు సంపాదించింది ఎవరూ?**

**అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాలకు కుటుంబ సభ్యులందరిపైనా కేసులు**

**కేటీఆర్ నీ బాషను మార్చుకో... దీన్ని ప్రజలు హర్షించరు**

**కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



జఫర్ గడ్, జూలై 8 మేజర్ న్యూస్ సూర్య:కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ దేశానికే మార్గదర్శకంగా నిలుస్తోందని ప్రభుత్వ పథకాలు ఎలాంటి అవినీతికి తాగు లేకుండా పేద ప్రజలకు అందుతున్నాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని 19మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 19లక్షల 02వేల 204రూపాయల విలువగల చెక్కులను అలాగే 36మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 13లక్షల 29వేల 500రూపాయల విలువగల చెక్కులను మొత్తం 55మంది లబ్ధిదారులకు 32లక్షల 31వేల 704రూపాయలచెక్కులను లబ్ధిదారులకు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతూ కూడా పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రైతులను అప్పుల ఊబి నుండి బయటకు తీసుకురావాలని 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల పంట రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదనీ అన్నారు. అయినా రెండు లక్షల పైన ఉన్న కొంత మందికి రుణ మాఫీ కాలేదని కొన్ని రాజకీయ పార్టీలు చౌకబారు విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించాలని 9రోజుల్లోనే 64లక్షల మందిరైతులకు 9వేల కోట్ల రూపాయలను ఖాతాలలో జమ చేసి చరిత్ర సృష్టించిందని వెల్లడించారు. అలాగే మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను మహిళలకు అందిస్తూనే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా




సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇదేనా తెలంగాణ బాషా, తెలంగాణ సంస్కృతి అని ప్రశ్నించారు. సిగ్గు లేనిది ఎవరికీ.... 10ఏళ్ల పాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడి వేల కోట్ల ఆస్తులు సంపాదించింది ఎవరని అన్నారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోయింది.... ఫోన్ ట్యాపింగ్ ద్వారా మీరు చేసిన అరాచకాలు, లిక్కర్ స్కామ్ కేసులో వేల కోట్లు దండుకొని జైలుకు వెళ్ళింది ఎవరూ, అధికారంలో ఉన్నప్పుడు చేసిన



పాపాలకు ఇప్పుడు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కామ్ కేసులలో ఇరుక్కున్న కుటుంబం ఎవరిదీ...... అయినా సిగ్గు లేకుండా మాట్లాడుతుంది ఎవరో ప్రజలకు తెలుసని దుయ్యబట్టారు. కేటీఆర్ తన బాషను మార్చుకోవాలని ఈ రకమైన బాషను తెలంగాణ ప్రజలు హర్షించరని హితవు పలికారు. ప్రభుత్వంలో ఏమైనా పొరపాట్లు జరిగితే ఎత్తి చూపాలని అంతేకాని మీ తప్పిదాలను కప్పిపుచుకోవడానికి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరైంది కాదని సూచించారు. ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ ముందుగా స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారికి జన్మదిన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో అవినీతిరహిత పాలన అందించడమే మా ధ్యేయం అని ఎంపీ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. విద్యా, వైద్యం వ్యవసాయం ఇలా ప్రతి రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకెళ్తుందని తెలియజేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని అన్నారు. ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజజీవ్ వికాసం, సన్న బియ్యం వంటి అనేక సంక్షేమ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్ళను అందజేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లను అందజేయడం జరుగుతుందన్నారు. గత పాలకుల వల్ల స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు.అనుభవం ఉన్న వ్యక్తి ఎమ్మెల్యే అయితే ఎలా ఉంటుందనడానికి కడియం శ్రీహరి పాలనలో మనకు కనిపిస్తున్న నియోజకవర్గ అబివృద్దే అందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తహసీల్దార్ శంకరయ్య, ఎంపిడివో సుమన్, డిప్యూటీ తాసిల్దార్ అనిల్ బాబు, ఆర్ ఐ బలరామస్వామి, దేవేందర్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కు తన వంతుగా కృషి బురదగా ఉన్న స్కూల్ లో మట్టిపోయించి నమహిళ ఉపాధ్యాయురాలు



డోర్నకల్ జూలై 08: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో హిందీ బోధిస్తున్న ఉపాధ్యాయురాలు కలపాల అనిత ఇదే పాఠశాలలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి 10 ట్రక్కుల మట్టిని పోయించి విద్యార్థుల ఇబ్బందులను తొలగించారు.ఇటీవల కురుస్తున్న వర్షాలకు పాఠశాల గేటు ముందట నీరు చేరి బురదగా మారింది. దీంతో పాఠశాలకు వచ్చే టీచర్లతో పాటు విద్యార్థులు ఇబ్బందులకు గురైతున్నారు. స్కూల్ గోడ పక్క నుంచి నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి నెలకొని ఉంది. ఇది గమనించిన ఉపాధ్యాయురాలు అనిత ట్రాక్టర్ యజమానులతో మాట్లాడి మట్టిని తీపుకొవచ్చేలా ప్రయత్నం చేశారు. నీరుచేరి బురదగా మారిన ప్రాంతంలో మోరం పోయడంతో ఇబ్బందులు తొలిగి విద్యార్థులు సాఫీగా స్కూల్ కి చేరుకుంటున్నారు. విద్యార్థుల ఇబ్బందులు తొలగించిన ఉపాధ్యాయురాలిని ప్రదానోపాధ్యాయులు బండి నరసింహారావు తో పాటు తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించి ధన్యవాదాలు తెలిపారు.

## ఆత్మకూరు లో రైతు గుర్తింపు నమోదు కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ ఎన్. సౌమ్య



ఆత్మకూరు జూలై 08, మేజర్ న్యూస్ (సూర్య):మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో రైతు గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమం వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ ఎన్ సౌమ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ సౌమ్య మాట్లాడుతూ ప్రతి రైతు నేరుగా వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న రైతు వేదికలొ రైతు గుర్తింపును నమోదు చేసుకోవాలని దానికి ఆధార్ కార్డుకు లింకు చేయబడిన చరవాణి తప్పనిసరిగా తీసుకొని వచ్చి సరియైన ఓటిపి ఇచ్చినచో రైతు గుర్తింపు నమోదవుతుంది అన్నారు. రైతులు తప్పక నమోదు చేసుకోవాలని తెలియజేశారు. రైతు గుర్తింపు నమోదు కార్యక్రమంలో రైతులు వల్లాల నవీన్ కుమార్, రేవూరి సాంబశివరెడ్డి, డాక్టర్ ఎంబడి ఐలయ్య ,తోట బిక్షపతి, కటుకూరు సుధాకర్ రెడ్డి, ఎర్ర శివారెడ్డి, పాండవుల గోవర్ధన్ ,పెరుమాండ్ల బిక్షపతి ,ఉప్పుల రవి, తోట మల్లేశం మహిళలు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు మొదటి ప్రాధాన్యతనివ్వండి



దేవరుప్పుల జూలై 08 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన రుద్రోజు ప్రదీప్ సోమవారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో యువతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం చెయ్యాలని కోరగా అందుకు సానుకూలంగా కేటీఆర్ స్పందించారని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



## లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

పాలకుర్తి జూలై 08 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు, కూలీలు, వివిధ వర్గాల ప్రజలు, ప్రజాసంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య పిలుపునిచ్చారు.మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రం లొ అధికారంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తుందని, దేశాన్ని కార్పోరేట్ శక్తులకు దారదత్వం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి బదులుగా కార్మికులను మోసగిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువస్తుందని దుయ్యబట్టారు. కనీస వేతనం. సంఘం పెట్టుకునే హక్కు. సమ్మె హక్కు. వేల రాయబడ్డాయని. ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తుందని. దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలైన ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మిక ఉద్యమంపై దాడి చేస్తుందని మండిపడ్డారు. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికుల ఉద్యమాన్ని దెబ్బతీసేందుకు రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుందన్నారు. జాతీయస్థాయి కార్మిక సంఘాల సారాధ్యంలో ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెను కార్మిక వర్గం కర్తవ్యం గా భావించి సమ్మెలో పాల్గొనాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎదనూరి మదార్, సిఐటియు నాయకులు మాసంపల్లి నాగయ్య, రైతు సంఘం మండల కన్వీనర్ బెల్లి సంపత్, రైతు సంఘం మండల నాయకులు ముస్కు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జరపోగబోయే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి





## బి.ఆర్.యస్ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి

పాలకుర్తి జూలై 08 మేజర్ న్యూస్ (సూర్య)రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ని బొంద పెట్టాలని, బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి కట్టుగా పనిచేయాలి అని బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు,పాలకుర్తి మండల పార్టీ ఇంచార్జ్ పల్ల సుందర్ రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ లు అన్నారు.మాజీ మంత్రి,బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతకింది ఉపేందర్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు 6 గ్యారెంటీలు తుంగలో తొక్కి పూట కొక్క మాట మారుస్తున్నారని గుర్తు చేశారు.ఏ ఊరికి వెల్లిన కాంగ్రెస్ నాయకులపైన ప్రజలు తిరుపడుతున్నరన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల వంటి కార్యక్రమాలు స్థానిక సంస్థల స్టంట్ లు అని కాంగ్రెస్ పార్టీని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారన్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు ముత్తారం గ్రామంలో చేసిన అభివృద్ధి పనులే ముత్తారం గ్రామంలో బి ఆర్ యస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, ముత్తారం క్లస్టర్ ఇంచార్జ్ మాచర్ల ఎల్లయ్య,మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, మండల నాయకులు కర్రె రవీందర్,కునూరు మధు,పార్టీ గ్రామ మాజీ కార్యదర్శి గ్యార ఎల్లయ్య, కుమార స్వామి,పొడిశెట్టి సురేష్,గాదరి సోమేశ్,గ్యార సిద్దార్థ్,భూక్యా నరేష్,బీసు నారాయణ,బొమ్మగాని వెంకన్న,కల్వల గోవింద రెడ్డి,ఉండాడి యాకయ్య,భూక్యా బాలు,చింతకుంట్ల మైసయ్య,వేముల రాములు,గ్యార ఐలయ్య,గ్యార సమ్మయ్య,గ్యార ప్రభాకర్,కార్తీక్,రాజేష్,భూక్యా రాజు,భూక్యా నరేష్ ముత్తారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కుటుంబ సభ్యుల%ఉ% సోషల్ మీడియా,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం దివంగత మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు..



పాలకుర్తి జూలై 08 మేజర్ న్యూస్ (సూర్య)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి వేడుకలు పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్ర పటానికి టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, 108 సృష్టికర్త రాజశేఖర్ రెడ్డి అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి,ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్,మాజీ ఎంపీపీ లు గడ్డం యాక సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, జడ్పీ మాజీ కో ఆప్షన్ ఎండీ మదర్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య,బొమ్మగాని భాస్కర్,చెరిపల్లి ఆదినారాయణ,గాదెపాక భాస్కర్, లావుడ్య భాస్కర్,ఎండీ సలీమ్, పెనుగొండ రమేష్,మండల యూత్ అధ్యక్షుడు హరీష్,జల్గం కుమార్,మేడారపు సుధాకర్,కామరాపు సునీల్, గుళ్ల వెంకన్న, గాదెపాక ఎల్లయ్య, పన్నీరు వెంకన్న, సలేంద్ర శ్రీనివాస్,మండల కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలు సాధించాలి ప్రిన్సిపల్ ఉపేందర్ రావు









నెల్లికుదురు జులై8 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనుఅభ్యసించి భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలు సాధించాలని ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్రావుఅన్నారు. మంగళవారంమండలకేంద్రంలోనిఆదర్శపాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపల్ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ ఇటీవలే విడుదలైన త్రిబుల్ ఐటీ2025 ప్రవేశ పరీక్ష ఫలితాలలోఆదర్శ పాఠశాలవిద్యార్థినిలుజి నందిని,ఎల్ వర్షిని,శ్రీవిద్య, ఏ అనూష ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థినిలు పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించారని భవిష్యత్తులో కూడాఅనుకున్న గమ్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రజా ప్రతినిధుల అరెస్ట్...




### పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.... మాజీ ప్రజా ప్రతినిధులు

మహబూబాబాద్ జులై 8 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న మాజీ సర్పంచ్ ల బిల్లులు తక్షణమే చెల్లించాలని, ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ మహబూబాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచులు నిరసన తెలిపేందుకు మహబూబాబాద్ నుండి మంత్రుల సభా ప్రాంగణం ఉన్న పర్వతగిరికి బయలుదేరారు. విషయం తెలుసుకున్న పోలీసులు మాజీ సర్పంచ్ లను, బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి మహబూబాబాద్ పట్టణం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భం గా మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ కమిషన్ లు తీసుకొని పెద్దవాళ్ళకు, బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇస్తున్నారని, మాజీ సర్పంచ్ లకు చెల్లించవలసిన కొద్దిపాటి బకాయిలను చెల్లి%శీ%చడానికి చేతులు రావడం లేదని విమర్శించారు. మాజీసర్పంచ్ ల పాత బకాయి చెల్లించకుండా కొత్త వాటికి శంకుస్థాపన ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అశోక్ నాయక్, ఇనుగుర్తి శ్యామ్, నర్మదా గుట్టయ్య, బొబ్బ లక్ష్మివెంకటట్ రెడ్డి,గుగులోత్ లక్ష్మిరామచంద్రు, బానోత్ మీరా దామునాయక్, భూక్యా బాలాజీ నాయక్, బానోత్ సుమన్ నాయక్ ,మేడి శారదవెంకన్న,భూక్యా రమేష్, బిఆర్ఎస్ మండల నాయకులు ఇమామ్ పాషా, మాజీకో-ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్, నలామాస సుధాకర్, బానోత్ నవీన్ నాయక్,బాదావత్ ప్రభాకర్,బానోత్ వినోద్, తప్పట్ల వెంకన్న, ధరావత్ బాలునాయక్,కేలోతు రమేష్,నక్కా వెంకన్న, ఎండి సలీం,పూజల శ్రీనివాస్ చలమల సాయి, కొచ్చర్ల అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు



భీమదేవరపల్లి, జూలై 08(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని భరతమాత మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మండల స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా డిపిఎం రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాద బీమా, రుణ బీమా వర్తింపచేస్తుందన్నారు. అర్హత ఉన్న అన్ని సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తుందని, మహిళ ఆర్థిక సాధికారత దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఈ సందర్భంగా భరతమాత మండల సమాఖ్య సాధించిన ప్రగతిని చూసి అభినందించారు. ఐకెపి కార్యాలయాన్ని, సమావేశ మందిరాన్ని ముగ్గులు, రంగురంగుల పుష్పాలు, బెలూన్లు తో అందంగా అలంకరించి, కోలాటం తో సంబరాలను ఘనంగా నిర్వహించారు. కాగా నేడు అన్ని గ్రామైక్య సంఘాల్లో సంబరాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం దేవానంద్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు నాగమణి, బాల సుందర్, సదానందం, కరుణాకర్, సమాఖ్య అధ్యక్షురాలు షబానా, కార్యదర్శి రజిత, కోశాధికారి హైమావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీత్ల పండుగ

డోర్నకల్ జూలై 08: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ అందనాలపాడు గ్రామం శీతల తండాలో సీత్లా పండుగ ఘనంగా ఆలయ పూజారి తండావాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పశువులు బాగుండాలని ప్రజలందరూ క్షేమంగా ఉండాలని శీతల యాడిని పూజ చేయడం జరిగింది. ఈ పూజలో ఆలయ పూజారి ఆంగోత్ లక్ష్మణ్,మాజీ సర్పంచ్ ఆంగోత్ మోహన్,డోర్నకల్ మండల యూత్ అధ్యక్షులు ఆంగోతు హరీష్,వాంకుడోత్ రాజు,హరి ఆంగోత్ హనుమ,వాంకుడోత్ రాందాస్,సాయికృష్ణ,మోహన్ సురేష్,రాజేష్,రామారావు దేవేందర్,ఉపేందర్,సురేష్ కటారియా,అఖిల్,అమర్ సింగ్ దామోదర్,రామకృష్ణ తదితరులు తండావాసులు ఘనంగా నిర్వహించడం జరిగింది.



## ఓటరు నమోదు పారదర్శకంగా నిర్వహించాలి



### ఎమ్మార్వో రాజేష్

భీమదేవరపల్లి, జూలై 08(మేజర్ న్యూస్ సూర్య): బీఎల్‌వోలు ఓటరు నమోదును పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మార్వో రాజేష్ అన్నారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ రైతు వేదికలో మంగళవారం బీఎల్‌వోలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రాజేష్ ఓటర్ల జాబితా తయారీ విధానం, ఎన్నికల నియామవళి పై బీఎల్‌వోలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. మరణించిన వారి పేర్లు కుటుంబ సభ్యులకు తెలియజేసి జాబితా నుంచి తొలగించాలన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో సూర్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీధర్, రాజు, రెవెన్యూ సిబ్బంది సాయి, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యుగంధర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క



కొత్తగూడ, జూలై 8 (మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు యాదగిరి కిరణ్ తండ్రి యాదగిరి యుగంధర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం రోజున వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క ఓదార్చి యుగంధర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదని, యుగంధర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆదేశాల మేరకు విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత బీఆర్ఎస్ ధర్మాపురం గ్రామ పార్టీ నాయకులు



దేవరుప్పుల జూలై 08 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం ధర్మాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు గ్రామ పార్టీ అధ్యక్షులు కన్నబోయిన దేవరాజు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి ఎడెల్లి వెంకన్న దౌపాటి అనిల్ కన్నెబోయిన సురేష్ సీనియర్ నాయకులు నూకల బిక్షం నూకల చిన్న సోమయ్య ఎడెల్లి సైదులు పోతుగంటి యాదగిరి మహమ్మద్ మైబు కన్నబోయిన చిన్న యాకయ్య కాసోజు బ్రహ్మచారి యువజన నాయకులు కన్నబోయిన రాజశేఖర్ అరవింద్ సుధాకర్ సందీప్ తాళ్లపల్లి సంపత్ ఖమ్మంపాటి బన్నీ గ్రామ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు కనీస సౌకర్యాలు కల్పించాలి...ఉదయ్ ధీర్



మహబూబాబాద్ జులై 08 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం మంజూరీ చేయాలని,జిల్లా జర్నలిస్టులకు స్థలంతో పాటు ఇందిరమ్మ గృహాలు మంజూరీ చేయించాలని విజ్ఞప్తి చేస్తూ మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్య మురళీ నాయక్ ద్వారా తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వినతి పత్రం అందించిన తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్.

# గ్రామ అధ్యక్షుడు కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ జయంతి

కాజీపేట జూలై 08 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటుకూరి రమేష్ ఆధ్వర్యంలో ప్రియతమ నాయకుడు మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి గజ మాల సమర్పించి ఘన నివాళి అర్పించిన అనంతరం పాదచారులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్మెట్ట వెంకటరమణ గౌడ్, 45వ డివిజన్ అధ్యక్షుడు సదానందం గౌడ్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాసరెడ్డి, మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కృష్ణ, కర్ర హరీష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్, నాయకులు అబ్దుల్ సమ్మద్, బస్కే రవి, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బస్క ప్రణయ్, నాగపురి రాజయ్య గౌడ్, నర్మెట్ట సుధాకర్ గౌడ్, బత్తిని విజ్జిగిరి గౌడ్ దామరుప్పుల కోటేశ్వర్, పైడిపాల శ్రీనివాస్, లాదెళ్ల కుమార్, నర్మెట్ట వేణుగోపాల్ గౌడ్, బుర్ర మధు గౌడ్, డాక్టర్ శ్రీనివాస్, బుర్ర



ప్రభాకర్ గౌడ్, బైరి స్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలి





## ఆయిల్ ఫామ్ తోటల సాగుతో అధిక లాభాలు ఏడిఏ పరుశురామ్

దేవరుప్పుల జూలై 08 మేజర్ న్యూస్ (సూర్య):రైతులు ఆయిల్ ఫామ్ తోటలు పెంచి అధిక ఆదాయం పొందాలని ఏడిఏ పరుశురాం సూచించారు. మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వివరించారు. చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందిస్తున్నామని వెల్లడించారు. ఎస్సీ ,ఎస్టీ రైతులకు 90 శాతం సబ్సిడీతో ఆయిల్ ఫామ్ మొక్కలను ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అందిస్తుందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు ఉన్న చిన్న, సన్నకారు రైతులకు వందశాతం సబ్సిడీ ద్వారా మొక్కలు అందజేస్తున్నామన్నారు. ఆసక్తిగల రైతులు మండలంలోని ఏవో ఏఈఓ లను సంప్రదించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దేవరుప్పుల మండల పరిధిలో అధిక సంఖ్యలో రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ తోటలు వేసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా 650 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు సాగులో ఉన్నాయని, ఈ సంవత్సరం ఆయిల్ ఫామ్ పంట కోత మొదలైందని, ఆయిల్ ఫామ్ పంటల ద్వారా మంచి ఆదాయం లభిస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పొలాలు, బోర్ల దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే బోరు నీళ్లు, వర్షం పడినప్పుడు వర్షపు నీరు ఆదా చేసుకోవచ్చని తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బజ్జూరి దివ్య ఏఈఓ సాగర్ భాస్కర్ సనా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట చౌరస్తాలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కాజీపేట జూలై 8 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండల కేంద్రంలో వరంగల్ మహా నగర పాలక సంస్థ 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజానాయకుడు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి, జనహృదయనేత, దళిత పేద విద్యార్థులకు ఉచిత విద్యను, రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంటు, 104, 108, ఆరోగ్యశ్రీ సృష్టికర్త, మహా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ జనహృదయనేత, దళిత పేద విద్యార్థులకు ఉచిత విద్యను, రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంటు, 104, 108, ఆరోగ్యశ్రీ సృష్టికర్త, మహా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ నాయకులు ముఖ్య నాయకులు యువకులు నడుమ జరుపుకోవడం జరిగింది, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకా లను నేటికీ అమలవుతున్నాయంటే దానికి ప్రధానమైనటువంటి కారణం ప్రజలకు ఎల్లకాలం ఉపయోగపడే పథకాలను పెట్టడమే ప్రధానమైన కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, 47వ డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, 63వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమాని బొడ్డు రాము, ఓజ్జా కరుణాకర్, మెరుగు రాజయ్య, ఆరూరి సాంబయ్య, దొంగల కుమార్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి బిలాల్ (బబ్లు),



జయకర్, కుమ్మరి నాగరాజు, మహిళ నాయకురాలు లలితా, రజియా, స్వరూప, మద్దెల శోభ, పోగుల శ్రీనివాస్, శోభనబోయిన బిక్షపతి, బిడారి రాజు, మాతంగి స్వామి, సిలువేరు మల్లికార్జున్, ఇమ్మడి రవి, గబ్బెట ఎల్లేష్, సిరిపాక కుమార్, పొంద్యాలు, శివరాం, ఆవులకొంకట శరత్, కాళేశ్వరం రేణుక, మాలతి, రాజేష్, నాన్నబోయిన రవి, క్రాంతి భరత్, గాలి శ్రీను (డాన్), పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు అర్షం చక్రి



ఆత్మకూరు జులై 08, మేజర్ న్యూస్ (సూర్య ): పరకాల నియోజకవర్గం పరకాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి తల్లి గత కొద్ది రోజుల క్రితం మరణించగా మంగళవారం సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు అర్షం చక్రి కట్కూరి దేవేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి దేవేందర్ రెడ్డి తల్లి చిత్రపటానికి నివాళులు అర్పించి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## మండల సమైక్య సమావేశం



తరిగొప్పుల జులై 8 మేజర్ న్యూస్ సూర్య మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని తరిగొప్పుల మండల ఏపీఎం విజయ అన్నారు మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రోజున సమావేశాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా శ్రీనిధి ద్వారా పొదుపు రుణాలు తీసుకున్న మహిళలు సకాలంలో చెల్లించి సంఘం యొక్క అభివృద్ధికి తోడ్పడాలని వారు సూచించారు తీసుకున్న డబ్బును కాలపరిమితి లో చెల్లించినట్లయితే తక్కువ వడ్డీ మాత్రమే పడుతుందని లేనియెడల వడ్డీ ఎక్కువ మొత్తంలో పడుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో దేవేందర్ రెడ్డి సీసీలు రాములు యాదగిరి, సిద్దులు అంగన్వాడీ సూపర్వైజర్లు వివోలు ఎమ్మెస్ ఆపరేటర్లు ఎఫ్సీఎల్ మహిళా సంఘాలు పాల్గొన్నారు.

### నాగరాజుకు నివాళులర్పించిన పిఎసిఎస్ చైర్మన్ శరత్ బాబు



శాయంపేట, జులై 8, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సీనియర్ క్లార్క్ గా పని చేస్తున్న బొమ్మ కంటి నాగరాజు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్ బాబు వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి లు మృతుని స్వగ్రామమైన గట్ల కాలిపర్తి లోని ఇంటికి వెళ్లి నాగరాజు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాగరాజు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధయాన్ని కలిగించాలని భగవంతుని వేడుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా నాగరాజు కుటుంబ సభ్యులకు దహన సంస్కారంల క్రింద వ్యవసాయ సంఘము నుండి పదిహేను వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ డైరెక్టర్ లు ఎలమంచి జయపాల్ రెడ్డి,గుర్రం అశోక్, బగ్గు రమేష్, చాడ మహేందర్ రెడ్డి, మంద మల్లయ్య, దైనంపల్లి వసంత, వ్యవసాయ శాఖ కార్యాలయ సిబ్బంది పెరుగు శంకర్, నాగలి లింగమూర్తి, పోశాలు తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట చౌరస్తాలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కాజీపేట చౌరస్తాలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాజీపేట జూలై 8 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండల కేంద్రంలో వరంగల్ మహా నగర పాలక సంస్థ 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజానాయకుడు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి, జనహృదయనేత, దళిత పేద విద్యార్థులకు ఉచిత విద్యను, రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంటు, 104, 108, ఆరోగ్యశ్రీ సృష్టికర్త, మహా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ జనహృదయనేత, దళిత పేద విద్యార్థులకు ఉచిత విద్యను, రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంటు, 104, 108, ఆరోగ్యశ్రీ సృష్టికర్త, మహా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ నాయకులు ముఖ్య నాయకులు యువకులు నడుమ జరుపుకోవడం జరిగింది, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకా లను నేటికీ అమలవుతున్నాయంటే దానికి ప్రధానమైనటువంటి కారణం ప్రజలకు ఎల్లకాలం ఉపయోగపడే పథకాలను పెట్టడమే ప్రధానమైన కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, 47వ డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, 63వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమాని బొడ్డు రాము, ఓజ్జా కరుణాకర్, మెరుగు రాజయ్య, ఆరూరి సాంబయ్య, దొంగల కుమార్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి బిలాల్ (బబ్లు), జయకర్, కుమ్మరి నాగరాజు, మహిళ నాయకురాలు లలితా, రజియా, స్వరూప, మద్దెల శోభ, పోగుల శ్రీనివాస్, శోభనబోయిన బిక్షపతి, బిడారి రాజు, మాతంగి స్వామి, సిలువేరు మల్లికార్జున్, ఇమ్మడి రవి, గబ్బెట ఎల్లేష్, సిరిపాక కుమార్, పొంద్యాలు, శివరాం, ఆవులకొంకట శరత్, కాళేశ్వరం రేణుక, మాలతి, రాజేష్, నాన్నబోయిన రవి, క్రాంతి భరత్, గాలి శ్రీను (డాన్), పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు.



నడికుడ జులై 8 మేజర్ న్యూస్ సూర్య నడికుడ మండలం కంటాత్మ కుర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భైరపాక భద్రయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 71వ జయంతిని పురస్కరించుకుని స్థానిక బస్సు స్థాండ్ వద్ద వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కంటాత్మకూర్ గ్రామా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పండ్లు పంపిణి చేసారు. భైరపాక భద్రయ్య మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకత్వాన్ని వహించిన వైఎస్ఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ఆయనను పేదల ప్రజల్లో దేవుడిగా నిలిపిందని పేర్కొన్నారు,.వైఎస్ఆర్ మహానేతగా ఆవిర్భవించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కారణమైందని అన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఆయన ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు.వారి అడుగు జాడల్లోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నడుస్తు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారూ అని అన్నారు...ఈ కార్యక్రమం లో మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## పేద ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన వైఎస్సార్ సంక్షేమ పథకాల ప్రదాత

### మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి



శాయంపేట, జులై 8, మేజర్ న్యూస్ సూర్య : పేద ప్రజల గుండెల్లో చిర స్థాయిగా ముద్ర వేసుకుని,ఎన్నో సంక్షేమ పథకాలను పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికంగా, వెనుకబడిన ప్రజల కోసం వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుపేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని,108 అంబులెన్స్ వాహనాన్ని తీసుకువచ్చారని తెలిపారు. పేద విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెట్టి నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసించాలని అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. వైఎస్సార్ ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, మారేపల్లి రవీందర్, రాజు, మామిడి సుదర్శన్, వినుకొండ శంకరాచారి,లడె రాజ్ కుమార్, మసికె కుమార్, మారేపల్లి రాజేందర్, మాడిశెట్టి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



భీమదేవరపల్లి, జూలై 08(మేజర్ న్యూస్ సూర్య):దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహానేతను స్మరించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, ఆదరి రవీందర్, మాడుగుల గోపి, నాయకులు డబ్బా శంకర్, పోగుల శ్రీకాంత్, వల్లెపు మహేందర్, బొల్లంపల్లి రమేష్, మాడుగుల యాదగిరి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం





తరిగొప్పుల జులై 8 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల కేంద్రంతో పాటు అక్క రాజు పల్లి, బొత్తల పర్రె , సోలిపురం, కనిలకుంట తో పాటు, కేజీబీవీ లో సోమవారం రోజున పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి మా పర్యవేక్షణలో ఉంటున్నారు పాఠశాలలోనే కాకుండా ఇంటికి వచ్చిన సందర్భాలలో మాట్లాడే విధానం నడవడిక ప్రతి ఒక్కటి గమనించుకుంటూ పిల్లలతో తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా మెలగాలని ఏదైనా చిన్న చిన్న తప్పులు చేసినప్పుడు గాబరా పడకుండా నెమ్మదిగా సర్ది చెప్పాలని వీటితోపాటు పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం సుచి శుభ్రతతో పాటు నాణ్యమైన మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని పిల్లలకు అందిస్తున్నామని తల్లిదండ్రులకు సూచించారు వీటితో పాటుగా విద్యార్థులు ఆధార్ శాతం చదవడం రాయడం అనే విషయాలను కూలంకుషంగా పిల్లల తల్లిదండ్రులకు సమావేశంలో సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నాయకుడు వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి.



### ప్రజల హృదయంలో చిరస్థాయిగా నిలిచి ఉంటాడు. నేటికీ వారి సంక్షేమ పథకాలే ఆదర్శం. దివంగత నేత వై.ఎస్.ఆర్. 76వ జయంతి సందర్భముగా ఘన నివాళులు అర్పించిన మంత్రి సీతక్క...

కొత్తగూడ, జులై 08( మేజర్ న్యూస్( సూర్య )కొత్తగూడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దమంగళవారం రోజున దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డా,, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా వై.ఎస్.ఆర్.కు ఘన నివాళి కార్యక్రమం ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క ,విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాలులు అర్పించారు.ఈ సందర్భముగా మంత్రి సీతక్క.మాట్లాడుతూ..మహానేత,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ రాష్ట్ర సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు అమోఘం అని అన్నారు. ఆయన సీఎంగా ఉన్న రోజులు ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచీల మారాయని, ముఖ్యంగా రైతులకు ఉచిత విద్యుత్ పథకం, రైతులకు ఏక కాలంలో పంట రుణమాఫీ, 104, 108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రీ-ఇంబార్సుమెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించడం, అర్హత కలిగిన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం, ఇందిర జల ప్రభ ద్వారా పేదలకు బోర్లు వేయించడం లాంటి అత్యున్నత పథకాలతో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని పెంచి, దేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని కొనియాడారు. ఆయన వ్యూహాత్మకంగా, ప్రతిష్టాత్మకంగా, ప్రణాళిక బద్దంగా చేసిన ప్రతి ఒక్క పథకం విజయవంతం అయి పేదల పాలిట పెన్నిధి వై.ఎస్.ఆర్. అయ్యారని, నేటికీ వారి సంక్షేమ పథకాలే ఆదర్శం అని అన్నారు. ఇవ్వాళ మహానేత వై.ఎస్.ఆర్. 76వ జయంతి సందర్భముగా వారికి మా ఘననివాళ్ళుఅర్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, ఇప్ప రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు, సుంకరబోయిన మొగిలి, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, మాజీ ఎంపీపీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, బానోత్ విజయ రూప్సింగ్, మాజీ జెడ్పిటిసి పులుసం పుష్పలత, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, బిట్ల శ్రీనివాస్, మాజీ,వైస్ఎంపీపీ,కాడబోయిన జంపయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి, జిల్లా యూత్ నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్, జిల్లా ఓబీసీ నాయకులు వల్లపు రంజిత్, తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అందుబాటులో తెలంగాణ సోనా ( ఆర్ ఎన్ ఆర్ )15048 వరి విత్తనాలు

శాయంపేట,జులై 8, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో తెలంగాణ సోనా ( ఆర్ఎన్ఆర్) 15048 రకం వరి విత్తనాలు 25 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి గంగా జమున ఒక ప్రకటనలో తెలియజేశారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 25 కిలోల బస్తాకు 500 రూపాయల సబ్సిడీ పోను 665 రూపాయలను రైతు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దీనికిగాను రైతు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, రైతు బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం జిరాక్స్ లను వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమర్పించి వరి విత్తనాలను పొందవలసి ఉంటుందని తెలియజేశారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## పెంచికలపేటలో యూరియా కోసం రైతుల గోస ఫర్టిలైజర్ షాపుల్లో యూరియా బస్తా350 రూపాయలు అధిక ధరకు విక్రయిస్తున్నారంటున్న రైతులు





ఆత్మకూరు జులై 08, మేజర్ న్యూస్ (సూర్య): యూరియా డిమాండ్ కు తగినట్టు రైతులకు యూరియా స్టాక్ లేకపోవడంతో నానా కష్టాలు పడుతున్నారు. మండలంలోని పెంచికల పేట పిఏసిఎస్ లో యూరియా కోసం రైతులు బారులు తీరారు. యూరియా బస్తాల కోసం మహిళా రైతులు కూడా వరుసలో నిలబడవలసి వచ్చింది. కాగా పెంచికలపేట పిఏసిఎస్ కు 440 బస్తాలు యూరియా రావడంతో ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున 220 మంది రైతులకు పంపిణీ చేశారు. ఫర్టిలైజర్ షాపులలో యూరియా బస్తా 350 రూపాయలు విక్రయిస్తున్నారని ఇక్కడ ధర తక్కువ కావడంతో పిఏసిఎస్ కు వస్తున్నట్లు రైతులు అంటున్నారు.

## కల్వాల మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో రవీందర్ రెడ్డి..



కేసముద్రం, జూలై 8:కేసముద్రం మండలం, కల్వాల మోడల్ స్కూల్ ను మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అంద్రు రవీందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్,ఎఫ్ ఆర్ ఎస్,ఇన్స్పైర్ గురించి పరిశీలించారు. కాగా పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల డిఇఓ రవీందర్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్, ఉపాధ్యాయులు సోమయ్య,నరసయ్య, కృష్ణ, పార్థసారథి,రమేష్, శ్వేత, ప్రవళిక, అరుణ భాయ్ ,సురేందర్ పాల్గొన్నారు.

## ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ సీత్లాపండుగ. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.



కురవి జూలై 8,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ సీత్లాపండుగ అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం గిరిజనులు ప్రతి ఏటా నిర్వహించే సీత్లా పండుగను పెద్దతండా గ్రామంలో సంప్రదాయ నృత్యాలతో,కోలటాలతో వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ గిరిజన వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలంటూ అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిమొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.

# బల్మూరి ని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**- స్థానిక రాజకీయాల పై సుధీర్ఘ చర్చ**
**- కలిసి కట్టుగా పనిచేయండి**
**- మళ్ళీ హుజురాబాద్ వస్తా**
**- పార్టీని కాపాడుకోవడమే మనకు ముఖ్యం**

కమలాపూర్ జులై 08 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లో టి పి సి సి ఉపాధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 3 గంటల పాటు స్థానిక రాజకీయాలపై పార్టీ పరిస్థితి పై నాయకులతో చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తె అలవోకగా గెలిచే స్థానాలు ఎన్ని ఆయా గ్రామాల లీడర్ల పై ప్రజలకు ఉన్న అభిప్రాయం ఏంటని అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎన్నికల్లో టికెట్ ఆశించిన రాకపోతే నారాజ్ కావొద్దు అని పార్టీ నిలబెట్టిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కలిసి కట్టుగా పని చేసి పార్టీని నిలబెట్టుకోవాలని,ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చేపట్టిన సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్లాలని సూచించారు. కమలాపూర్ మండలంలో అన్ని స్థానాల్లో మూడు రంగుల జెండ ఎగరాలన్నారు. సీనియర్ నాయకులు యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని అన్నారు. త్వరలోనే హుజురాబాద్ కి వస్తానని ఇక్కడకు రాని వారిని తప్పకుండా కలుసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, ఇల్లంతకుంట దేవస్థాన డైరెక్టర్ నారాయణ రెడ్డి,కానిపార్తి మాజీ సర్పంచ్ రవీందర్,సీనియర్ నాయకులు కొండ తిరుపతి, ఉప్పాసి కృష్ణ, ఇనుగాల సారంగపాణి, ఎన్ ఎస్ యు ఐ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు హనుమాన్ ప్రసాద్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు మాట్ల రాజేష్, వెంకటేష్, దినేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**- ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలి.**
**- సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాలను విడుదల చేయాలి.**
**- టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి**

కమలాపూర్ జులై 08 మేజర్ న్యూస్ సూర్య :- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కమలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలోని అంబాల,శ్రీరాములపల్లి,మాదన్నపేట,శనిగరం, మర్రిపల్లిగూడెం,గుండేడు ,కన్నూరు, భీంపల్లి గ్రామాల్లోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఉపాధ్యాయ, విద్యారంగ ఉద్యమాల పై చర్చించడం జరిగిందని టి పి టి ఎఫ్ కమలాపూర్ మండల అధ్యక్షులు ఉజ్జేతుల రాజు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టి పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలన్నారు. వివిధ యాజమాన్యాల కింద కొనసాగుతున్న పాఠశాలలు అన్నింటినీ ఒకే గొడుగు కిందకి తీసుకువచ్చి కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ప్రమోషన్ లు,బదిలీల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల వివిధ రకాల బిల్లులను విడుదల చేయాలని, పిఆర్సీ ని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలన్నింటికీ పదివేల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలన్నారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బత్తిని శ్రీరామాంజనేయులు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మెకాలపు జీతాలను వెంటనే విడుదల చేయాలని, 2008 డీఎస్సీ కాంట్రాక్టు టీచర్లకు 12 నెలల జీతాన్ని విడుదల చేయడంతో పాటుగా వారికి పే స్కేలు వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు టిపిటిఎఫ్ కమలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి లకుం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య , గొడిశాల రమేష్, నిగ్గుల బిక్షపతి, అత్తే శ్రీనివాస్, శ్రీరాములు, గుమ్మడి ప్రసాద్ , భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా వైద్య శిబిరం



దేవరుప్పుల జూలై 08 మేజర్ న్యూస్ (సూర్య):ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పులిపంపుల మమత ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి, అలాగే వారి సంక్షేమాన్ని మెరుగుపరచడానికి వైద్య శిబిరం ఎంతో సహాయపడుతుందని వారు అన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్య ఆరోగ్య సిబ్బంది మహిళలకు హెల్త్ ప్రొఫైల్ పరీక్షలు బీపీ షుగర్ వైద్య సేవలు అందించడం మహిళల ఆరోగ్య సంరక్షణలో కీలకమైనవని తెలిపారు. మహిళల సాధారణ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన చికిత్సలను అందించడం మహిళలకు ఎంతో మేలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట్ రెడ్డి ఎంఎస్ ఓబి శారద శైలజ ఎక్స్ ఓబి ఉమా సీసీలు సోమనారాయణ ఉమ సుదర్శన్ వివోఏలు సులోచన సరళ స్వామి ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం వసంత ల్యాబ్ టెక్నీషియన్ వేణు కుమార్ ఆశ వర్కర్లు రమణ పర్వీన్ లక్ష్మీ అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన డిసిపి రాజమహేంద్ర నాయక్




జనగామ జిల్లా ప్రతినిధి. జులై 08(సూర్య):-2025 సంవత్సరానికి గాను ఉత్కృష్ట సేవా పథకానికి జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఎంపిక కావడం పట్ల జనగామ ఎస్హెచ్ఓ హర్షం వ్యక్తం చేశారు.జనగామ జిల్లా ప్రభుత్వ అధికారులు. జనగామ వాస్తవ్యులు.హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు చుంచు శ్రీకాంత్ మాట్లాడుతూ.జనగామ వాస్తవ్యుడిగా జనగామ డిసిపి కి ఉత్కృష్ట సేవా పథకం రావడం చాలా సంతోషంగా ఉందని, జనగామ జిల్లా లో డీసీపీ రాజా మహేంద్ర నాయక్ మరియు సిఐ (స్ హెచ్ ఓ) దామోదర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో శాంతిభద్రతలను కాపాడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ లో ఫీజుల వసూల్ ఫుల్. చదువులో మాత్రం నిల్..

**- అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన**

**- విద్యను వ్యాపారంగా మలుచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలు**

**- నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూల్ పర్మిషన్లు రద్దు చేయాలి.**

**డిఎస్ఎ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ**




కమలాపూర్ జులై 08 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించని ప్రైవేటు స్కూళ్ల పర్మిషన్లు రద్దు చేయాలని కోరుతూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమలాపూర్ ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ కమలాపూర్ మండల పరిధిలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బుక్స్, యూనిఫామ్స్, స్టేషనరీ వస్తువులు అధిక రేట్లకు అమ్ముతూ విద్యాశాఖ నిబంధనలను పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. చాలావరకు ప్రైవేట్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకుండా ఉన్నాయని అలాంటి పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి తనిఖీ చేసి ఆ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలో ప్లే గ్రౌండ్ లేదని చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని ప్రభుత్వం చెప్పినే కనీస సౌకర్యాలు లేని పాఠశాలలకు పర్మిషన్లు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులతో నిలువు దోపిడి చేస్తూ అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యార్థులకు బోధన చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుక్ నాలెడ్జ్ తప్ప జనరల్ నాలెడ్జ్ తెలియడం లేదని అన్నారు. మండల విద్యాధికారి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకొని పక్షంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలలను సందర్శించి నిబంధనలు పాటించని పాఠశాలల ముందే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ జిల్లా నాయకులు శేఖర్, శీను తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై మహిళలకు అవగాహన





దేవరుప్పుల జూలై 08 మేజర్ న్యూస్ (సూర్య):దేవరపుల మండల కేంద్రంలోని చందన మండల మహిళా సమాఖ్య భవన్ లో మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఏ.డి.ఆర్.డి.ఓ నూరుద్దీన్ మహిళలకు కార్యాచరణ ప్రణాళిక బ్యాంకు లింకేజీ రుణ వితరణ వడ్డీ లేని రుణాలు పంపిణీ నూతన ఎంటర్ప్రైజెస్ మంజూరు రుణ బీమా ఆరోగ్యం పోషణ సిఎఫ్ఎల్ వారి ఆర్థిక అక్షరాస్యతపై మహిళ సంఘాలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూపీఐ మేనేజర్ తరుణ్ సక్సేనా ఏపీఎం వెంకట్ రెడ్డి అంగన్వాడి సూపర్వైజర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి....



స్టేషన్ ఘనపూర్, జులై08,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని స్వర్ణ విజయం మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నెల 8 నుంచి 16 వరకు జరిగే ఇందిరా మహిళ శక్తి సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,
డిపివో నాగపూరి స్వరూప,ఎంపీడీఓ విజయశ్రీ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు.వీటిని మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధిని సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోమెడికల్ ఆఫీసర్ డాక్టర్ రూబిన, డిపిఎం నాన్ ఫామ్ ప్రకాష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్య, స్వర్ణ విజయ మండల సమైక్య అధ్యక్షురాలు భేతి మంజుల, ఎపీఎం కడారి కుమారస్వామి స్వామ, సీసీలు రజిని, ఉమా, యాదగిరి, ఎమ్మెస్ ఓబి కుమార్, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారి పై ప్రమాదకరంగా చెట్టు కొమ్మ



రేగొండ, జులై 08, మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రం పరిధిలోని జాతీయ రహదారిపై ఓ చెట్టు కొమ్మ ప్రమాదకరంగా మారింది. దీంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు చెట్టు కొమ్మ అడ్డంగా ఉండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల కురిసిన వర్షాలకు, ఈదురు గాలులకు మండల కేంద్రము నుండి రూపిరెడ్డిపల్లి గ్రామం మధ్య ఉన్న రంగరాయి కుంట సమీపంలోని ప్రధాన రహదారి పై చెట్టు కొమ్మ రోడ్డు వైపుకు పడిపోయింది. వారం రోజుల నుంచి ఈ కొమ్మ రోడ్డు పక్కకు పడి అలానే ఉంది. ఆదమరిచి ప్రయాణిస్తే ప్రమాదం పొంచి ఉందని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డు చివరన పడిన కొమ్మ వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. రాత్రి వేళలో ఈ కొమ్మ మరింత ప్రమాదకరం. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న చెట్టు కొమ్మను అధికారులు గుర్తించకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకముందే ప్రమాదకరంగా ఉన్న చెట్టు కొమ్మను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

## కుష్టి వ్యాధి రహిత సమాజం కై ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

### తెలంగాణ రాష్ట్ర లెప్రసీ జాయింట్ డైరెక్టర్ జాన్ బాబు.



కురవి జూలై 8,మేజర్ న్యూస్ (సూర్య ):కుష్టి వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర లెప్రసీ జాయింట్ డైరెక్టర్ జాన్ బాబుఅన్నారు. మంగళవారం బలపాల,కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్ర కుష్ఠ వ్యాధి నిర్మూలన బృందం సభ్యులతో జిల్లా కుష్టి వ్యాధి నిర్మూలన అధికారి డాక్టర్ విజయ్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా లెప్రసీ జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వ్యాధిని ప్రాథమిక దశలోని గుర్తించి పూర్తిగా నిర్మూలించవచ్చని ఆయన అన్నారు.అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాధికి ఉచితంగా మందులు లభిస్తాయని అన్నారు. స్పర్శ లేని రాగి రంగు మచ్చలను గుర్తించి తొందరగా చికిత్స చేయటం వలన వారికి ఎలాంటి డిఫార్మిటీస్ లేకుండా ఉంటుందని అన్నారు. బలపాల కురివి కేంద్రాల పరిధిలోచికిత్స పొందుతున్న లెప్రసీ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కుష్ఠ నిర్మూలన అధికారి డాక్టర్ విజయ మాట్లాడుతూ 2027 సంవత్సరం నాటికి ఈ వ్యాధి మన దేశం నుండి నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా బాధ్యత వహించాలని అన్నారు. కార్యక్రమంలో బలపాల కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ స్రవంతి డాక్టర్ విరాజిత డాక్టర్ యశస్విని మరియు రాష్ట్ర కుష్ఠ నిర్మూలన బృంద సభ్యులు సకలా రెడ్డి వెంకటేశ్వర్ చారి, శ్రీనివాసరెడ్డి డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ ఎల్లయ్య వరుకరణ్ రెడ్డి , సి హెచ్ ఓ భద్రమ్మ హెచ్ ఈ ఓ గౌసిద్దీన్ , పి హెచ్ ఎన్ శోభ, మహిళా సూపర్వైజర్స్ , స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎం మరియు మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే కడియం శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన పొట్లపల్లి...



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),జులై08,మేజర్ న్యూస్(సూర్య):మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుట్టిన రోజు సందర్భంగా చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధరరావు,ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు,ఆలయ అర్చకులు,చిల్పూర్ మండల నాయకులు, మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హన్మకొండ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,పూలబొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం చిల్పూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గద్దమీది సురేష్,పీఏ సిఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు,మాజీ సర్పంచ్ రాజమహేందర్ రెడ్డి,నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు,బూర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నష్టపోకుండా రీసర్వే చేయించాలి...

### మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, జులై08,మేజర్ న్యూస్ ( సూర్య ): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామ పరిధిలోని వ్యవసాయ భూములలో నుంచి తీస్తున్న పిల్ల కాలువల ద్వారా రైతులు నష్టపోకుండా అధికారులు రీ సర్వే చేయించాలని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి కోరారు.ఈ విషయంపై మంగళవారం గ్రామాన్ని సందర్శించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ భూమిలోని పిల్ల కాల్వలు సర్వే చేసే సమయంలో ఆ విషయాన్ని రైతులకు తెలియపరచకుండా సర్వే చేసి మధ్య పెట్ట దం జరిగిందన్నారు. తీరాచివరి సమయంలో నోటీసు ఇచ్చి లిస్టును సెటిల్మెంట్ చేసి ఇవ్వడం జరిగిందని తెలిపా రు. అవసరం లేనిచోట కాల్వలు పెట్టడం తవ్వించార ని అవసరం ఉన్న చోట కాలువలు తవ్వించలేదని పేర్కొన్నారు. ఏ ఒక్క రైతుకు చెప్పకుండానే అధికారులు వారంతటవారే సర్వేచేయడం జరిగిందని రైతులతో గ్రామసభపెట్టి నిర్ణయం చేస్తే బాగుండేదన్నారు. రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా ఈ సర్వే యడం సరికాదన్నారు.కాల్వలకు తాము వ్యతిరేకం కాదని, కాలువలు కూడా కావాల్సిందేనని, కాని రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని, ఇప్పుడున్న పరిస్థితిలో రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని అన్నారు.అదేవిధంగా పేపర్ ప్రకటన నోటీస్ ఇచ్చిన వెంటనే తాను రెండుసార్లు అభ్యంతరం తెలిపడం జరిగిందని తన వాదనను పరిగణలోకి తీసుకోలేదని,అందుకే మళ్లీ రీసర్వే చేసి, రైతులను నష్టపోకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# పాలకుర్తి లో ఇందిరా మహిళ శక్తి సంబరాలు



పాలకుర్తి జులై 08 మేజర్ న్యూస్(సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నెల 8 నుంచి 16 వరకు జరిగే ఇందిరా మహిళ శక్తి సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా డి.ఆర్.డి.ఏ అడిషనల్ పి డి నూరుద్దీన్, పాలకుర్తి మెడికల్ ఆఫీసర్ సిద్దార్థ రెడ్డి,మండల సమాఖ్యఅధ్యక్షురాలు గునిగంటి భాగ్యలక్ష్మి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు.వీటిని మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధిని సాధించాలని తెలిపారు. అనంతరం కార్య చరణ ప్రణాళిక, బ్యాంక్ లింకేజీ ఋణ వితరణ, వడ్డీ లేని ఋణాలు పంపిణీ , నూతన ఎంటర్ ప్రైజెస్ మంజూరి, ఋణ బీమా,గుప్పుడు పప్పు పంపిణీ, సఖి వారితో మహిళా చట్టాల వివరణల కార్యక్రమా ల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లు, ఏ పి యం నరేందర్, సి సి లు మహిళ సంఘం నాయకురాళ్లుతదితరులు పాల్గొన్నారు.

సూర్య



# విద్యార్థుల్లో విజ్ఞానతృష్ణ ను పెంచే ఉపకరణాలు ఏర్పాటు చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌లి హన్మకొండ వరంగల్ ప్రాంతాల్లో పర్యటన

వరంగల్ టౌన్, జూలై 08, మేజర్ న్యూస్ సూర్య, విద్యార్థుల్లో విజ్ఞానతృష్ణ ను పెంచే ఉపకరణాలు ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం నగర పరిధిలో గాక బాలసముద్రం లోని గ్రేవి యార్డ్ తో పాటు ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాలలోని పార్క్, వరంగల్ ప్రాంతం లోని కోట చెరువు , చిన్న వడ్డేపల్లి చెరువు ఎంహెచ్ నగర్ పార్క్ క్రిస్టియన్ కాలనీ కమ్యూనిటీ హాల్, పార్క్, నర్సరీ ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భం గా హన్మకొండ పరిధి లో గ్రీవెన్స్ లో అందిన ఫిర్యాదు మేరకు 30 వ డివిజన్ బాల సముద్రంలోని గ్రేవీ యార్డ్ ను కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి వాస్తవ స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాల లో గల సైన్స్ పార్క్ ను కమిషనర్ సందర్శించి పార్క్ లో ఏర్పాటుచేసిన ఉపకరణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు సూచనలు చేస్తూ గ్రీనరీ ఏర్పాటు తో పాటు విద్యార్థుల్లో మరింత సృజనాత్మకతను పెంపొందించే సైన్స్ సంబంధ ఉపకరణాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందో పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం వరంగల్ ప్రాంతం లోని చిన్న వడ్డేపల్లి చెరువు ,ఏం హెచ్ నగర్ పార్క్ కోట చెరువు, క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ తో పాటు క్రిస్టియన్ కాలనీ పార్క్ నర్సరినీ పరిశీలించారు. కమిషనర్ క్రిస్టియన్ కాలనీ నర్సరీ లో



పర్యటించి పెంచబడుతున్న మొక్కల వివరాలు నర్సరీ సామర్థ్యం తదితర వివరాలు అడిగి తెలుసుకొని మొక్కల పెంపకం కోసం నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రావుల కొమ్మల కిషన్ వస్కుల బాబు, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ,ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లు రమేష్ ,లక్ష్మారెడ్డి, ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి ,ఈ ఈ లు రవికుమార్, శ్రీనివాస్, సంతోష్ బాబు ,డి ఈ లు రాజ్ కుమార్, రవి కిరణ్, రంగా రావు, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ , ఏ ఈ లు హరి కుమార్ రాగి శ్రీకాంత్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి...




స్టేషన్ ఘనపూర్, జులై08,మేజర్ న్యూస్(సూర్య):మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదినాన్ని పురస్కరించుకునిజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ గుర్రం రాజు,జిల్లా నాయకులు గట్టు చేరాలు,గట్టు కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# షూటింగ్ బాల్ లో జాతీయ స్థాయి కి ఎంపికైన గ్రామీణ క్రీడాకారులు....






స్టేషన్ ఘనపూర్,జులై08, మేజర్ న్యూస్(సూర్య):ఏప్రిల్ నెలలో 26 నుండి 28 వరకు నారాయణపేట జిల్లా జరిగినటువంటి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో చాగల్లు గ్రామానికి చెందిన పి. సాత్విక్ అలాగే చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన సాయిప్రియ అనే విద్యార్థులు ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారని షూటింగ్ బాల్ అసోసియేషన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ మంగళవారం తెలిపారు. వీరు ఆగష్టు నెలలో 19 నుండి 24 వరకు బీహార్ రాష్ట్రంలోని గయా పట్టణంలో జరగబోయే జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.ఎంపికైన క్రీడాకారులను జనగామ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల యుగేందర్ రెడ్డి, జిల్లా షూటింగ్ బాల్ కమిటీ సభ్యులు. దేవుసింగ్,చింతకింది సుధాకర్,రాజురెడ్డి, అశోక్, రాజేందర్, చందర్, అజయ్, సాంబరాజు లు అభినందించారు.